నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 05 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలి

- సింగూర్ ఎడుమ కాలువలను వెంటనే పూర్తి చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా వ్యాప్తంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, వారికి ఎకారాకు రూ.50వేలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను కోరారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వరి, జొన్న ఇతర పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారన్నారు. సంబంధిత అధికారులు పంటల పర్యటన నిర్వహించి నష్టపోయిన పంటలకు అంచనా వేసి నష్ట పోయిన రైతుల ఎకరాకు రూ.50 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగూర్ ఎడుమ, కుడి కాలువలకు 2008లో బడ్జెట్ కేటాయించినప్పటికీ 17 ఏండ్లు ఎందుకు కాలువల నిర్మాణం పూర్తి కాలేదని, వెంటనే పూర్తి చేయాలన్నారు. అవసరం అయినా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, రాజయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో కంటి పరీక్షలు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పీఎంఓ, ఆర్‌బీఎస్‌కే ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి అన్నారు. శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 7 తేది నుంచి సంగారెడ్డి జిల్లాలో "0" ఏండ్ల వయస్సు నుంచి "6"ఏండ్ల వయస్సు గల పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కనుక ఆ వయస్సు గల పిల్లలకు వారి తల్లి దండ్రులు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ సంగారెడ్డి డా.సునంద, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ నారాయణ ఖేడ్ డా. సంధ్యా రాణి, డిప్యూటీ డీఎం అండ్‌హెచ్ఓ జహీరాబాద్ డా.మనోహర్ రెడ్డి , ఆర్‌బీఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రికి సీతారాముల కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రం అందజేత



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో ఈనెల 6న పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించే సీతారాముల కళ్యాణోత్సవానికి హాజరుకావాలని అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి లోని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, ఆలయ అర్చకులు లక్ష్మణ చారి, యువర్ నాయకులు డాకూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం మైనార్టీల నిరసన



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలు వఫ్ బిల్లును పార్లమెంటులో ఆమోదించడానికి నిరసనగా శుక్రవారం ప్రార్థన అనంతరం నల్ల బ్యాడ్జీలు, బ్యానర్లతో నిరసన తెలిపారు. నియోజకవర్గంలోని కోహిర్, ఝరాసంగం, మొగుడంపల్లి, న్యాల్‌కల్, జహీరాబాద్ పట్టణంతోపాటు మండలాల్లోని వివిధ గ్రామాల్లో ముస్లిం మైనార్టీ సహోదరులు మసీదుల వద్ద నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని పార్లమెంట్లో ఆమోదించడానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముస్లిం మైనార్టీలను అణగదొక్కుతే దేవుడే చూసుకుంటాడన్నారు. ఈ కార్యక్రమంలో అహ్మద్, అయ్యోబి, మజీద్, అక్బర్, రషీద్, సయ్యద్ అలీ, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మెడికల్ కళాశాలకు బస్సు అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మెడికల్ కళాశాలకు తోషిబా ఇండస్ట్రీస్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య, సూచనల మేరకు బస్సు అందజేసింది. తోషిబా ఇండస్ట్రీస్ సీఎస్‌ఆర్ ఫండ్స్ ద్వారా రూ.33 లక్షలతో నూతనంగా కొనుగోలు చేసిన బస్సును మెడికల్ కాలేజీకీ కేటాయించారు. ఈ సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ఫ్లాగ్ అఫ్ చేసి మెడికల్ కాలేజీకీ బస్సును అందజేశారు.

డా.శ్వేతను యువత ఆదర్శంగా తీసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

ఎన్ని కష్టాలొచ్చినా ఎదురొడ్డి నిలబడి.. తన తండ్రి కలలు గన్న డాక్టర్‌గా ఎదిగిన డాక్టర్ శ్వేతను యువత ఆదర్శంగా తీసుకొవాలని అంబేద్కర్ సమతా యూత్ సీనియర్ సలహాదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడ్డే కిష్టయ్య అన్నారు. మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పోతరాజు శ్వేత ఏంబిబిఎస్ పట్టా పొందిన సంద ర్భంగా అంబేద్కర్ సమత యూత్ అధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కడు పేదరికం నుండి ఏంబీబీఎస్ పట్టా పొందే వరకు సాగిన ప్రయాణం యువతి, యువకులకు స్ఫూర్తిదాయకమన్నారు. చిన్న వయసులోనే తండ్రినీ కోల్పోయి, పేదరికంలో ఉండి కూడా.. తన అకుంఠిత దీక్ష పట్టుదలతో తన తండ్రి స్వప్నాన్ని పూర్తి చేసిందని కొనియాడారు.కుటుంబానికి, గ్రామానికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిందన్నారు. గ్రామం లోని యువతి, యువకులు శ్వేతను ఆదర్శంగా తీసుకొవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమతా యూత్ ప్రెసిడెంట్ భాను చందర్, వడ్డే నందు, మాజీ సర్పం చ్ లక్ష్మణ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గణేష్, జూపల్లి నర్సింలు, సిరిసిల్ల రాజేశం, స్వామి చరణ్, వినోద ,కానిస్టేబుల్ శృతి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన భగీరథ సరఫరా.. మంచినీటి కటకట



- మూడో రోజు కార్మికుల నిరసన

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్ కల్, ఝరాసంఘం మండలాలకు చెందన మిషన్ భగీరథ కార్మికులు తమ సమస్యలు పరిష్కారించాలని, సంబంధిత అధికారులు పట్టించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని దానికి నిరసనగా ఆందోళనకు దిగారు. ఈ నిరసన శుక్రవారం మూడో రోజుకు చేరింది. కార్మికులు చేస్తున్నా నిరసన కారణంగా మండలాలకు మిషన్ భగీరథ మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దీన్ని ఫలితంగా మండలాల ప్రజలు మంచినీళ్లు లేక అల్లాడిపోతున్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. 8 నెలల జీతాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ ఐడీ కార్డులు అందజేయాలని మిషన్ భగీరథ కార్మికులు ఆందోళనకు దిగామని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల, అధికారుల నిర్లక్ష్యంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కార్మికులు జీతాలు సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదని కార్మికులు తెగేసి చెప్పారు. సమ్మె చేస్తున్న వారిలో రాములు, బిచ్చప్ప, గోపాల్ రెడ్డి, రాకేష్, సురేష్, కృష్ణ, నరసింహులు, తదితరులు ఉన్నారు.

250 కిలోల గోటి తలంబ్రాలను అందజేత



నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణం కోసం గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనే అవకాశాన్ని గజ్వేల్‌కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు మూడోసారి అవకాశం ఇచ్చినట్లు భద్రాచలం ఈవో శ్రావణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం భద్రాచలం చేరుకున్న గోటి తలంబ్రాలను ఈవోకు అందించారు. ప్రతీవ్యక్తిలో రామభక్తి నెలకొల్పాలని గత 45రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన వేలాది మంది భక్తులచే గోటితో వడ్లను ఓలిపించి 250కిలోల పైగా గోటి తలంబ్రాలను సిద్ధం చేసి చేసి తీసుకొచ్చినట్టు చెప్పారు. దేవస్థానంలో కళాశాలతో ఊరేగింపు చేసి దేవస్థానంలోనే తలంబ్రాలకు ప్రత్యేక పూజ జరిపి రామకోటి రామరాజు అందజేశారు. గత 26 ఏండ్ల రామకోటి రామరాజు కృషి పట్టదల అమోఘమన్నారు. లక్షల మంది భక్తులచే రామనామం లిఖింపజేపించమే కాకుండా గత 3ఏండ్ల నుంచి కోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం చుట్టి గ్రామ, గ్రామాన్ని తట్టి అద్భుతంగా నిర్వహించిన రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఎన్నో కష్టాలను అనుభవిస్తున్న లెక్కచేయకుండా రాముని కోసమే తన జీవితాన్ని దారపోసిన గొప్ప రామభక్తుడు అని కొనియాడారు. అక్కడ ఉన్న ముత్యాల తలంబ్రాలలో రామకోటి రామరాజు తీసుకెళ్లిన గోటి తలంబ్రాలు కూడా కలిపారు.

అనావృష్టి...అతివృష్టి

పంట నష్టం అపారం... అంచనా గోరంతే



వర్షానికి నేలకొరిగిన పంట..

- ఈయాసంగిలో అమల్లోలేని పంటల బీమా
- నీటి ఎద్దడి వల్ల ఎండిన వరి, జొన్న, మొక్కజొన్న పంటలు
- అకాల వర్షాలు, వడగండ్లతోనూ పంట నష్టం
- క్షేత్రస్థాయి పర్యటన చేయకుండానే ప్రాథమిక అంచనాలు
- దెబ్బతిన్న పంటలకు పరిహారమివ్వాలి:రైతు సంఘం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"మైలారం రత్నయ్యది మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని సూరంపల్లి. యాసంగిలో చెర్వు నీటి ఆధారంగా జొన్న పంటేశాడు. కాల్వకు నీళ్లొదకపోవడంతో చెర్వు ఒట్టిపోయింది. నీళ్లలేక జొన్న పైరెండిపోవడంతో తల్లడిల్లిపోయాడు. ప్రత్యామ్నాయంగా ఊర్లో డ్రైయినేజీ కాల్వల్లో పారే మురుగు నీరును ఎంచుకున్నాడు. ఊర్లోని మురుగునీరు చేరే చోట గుంట తవ్వి మోటర్ పెట్టి జొన్న పంటకు నీళ్ల కట్టి పైరును బతికించుకునేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నాడు" ఉమ్మడి మెదక్ జిల్లాలో యాసంగిలో నీటి ఎద్దడి సమస్యకు అద్దం పట్టె ఇలాంటి సంఘటనలు బోలెడున్నాయి. పచ్చటి పొలాలెండిపోతే పశువుల్ని మేపారు. పగుళ్ల పట్టిన పొలాల్ని చూసి కన్నీరెట్టారు. మిగిన పైరు చేతికొచ్చే వేళ వడగండ్లు పడి కడగండ్లు మిగిల్చాయి. పంట నష్టానికి పరిహారమిచ్చి ఆదుకోవాలని సర్కార్ సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఈ యాసంగీ సీజన్‌లో వివిద రకాల పంటలు అధికంగా సాగు చేశారు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత ఉన్నదన్న ఆశతో రైతులు వరి, జొన్న, మొక్కజొన్న, శనగ వంటి నీటి ఆధారిత పంటలేశారు. మల్లన్నసాగర్, సింగూర్, నల్లవాగు ప్రాజెక్టుల నీటిని పొదుపుగా విడుదల చేయడం వల్ల కాల్వలకు నీరందక వరి, జొన్న, మొక్కజొన్న పంటలకు నీటి ఎద్దడి ఏర్పడింది. ఎండల తీవ్రత వల్ల భూగర్భ జలాలు 8 నుండి 13 మీటర్ల లోతుకు పడిపోవడం వల్ల బోర్లు, బావులు ఒట్టిపోయాయి. వీటి కింద సాగు చేసిన వరి, ఇతర ఆరుతడి పంటలు కూడా నీటి ఎద్దడి వల్ల పూర్తిగా ఎండిపోయాయి.

నీటి ఎద్దడి, వడగండ్లతో అపార నష్టం

యాసంగీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు తీవ్రమైన నీటి ఎద్దడి సమస్య తలెత్తింది. సాగునీటి ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని ప్రభుత్వం పొదుపుగా విడుదల చేయడం వల్ల చివరి ఆయకట్టులో సాగు చేసిన వరి పైర్లకు నీళ్లంతక పైర్లు పచ్చపడుతున్న దశలోనే పొలాలు పగుళ్లు పట్టాయి. ఎండల తీవ్రత, కరెంట్ కోతల వల్ల కూడా బోర్లు, బావుగా ఆధారంగా సాగు చేసిన పైర్లు పూర్తిగా ఎండిపోయాయి. ప్రాజెక్టుల కింద నీటిని విడుదల చేయకపోవడం వల్ల కాల్వల దిగువ భాగంలో భూగర్భ జల మట్టం తగ్గింది. మెట్ట ప్రాంతాల్లోనూ భూగర్భ జలాలు కొన్ని జిల్లాలో 13 నుండి 15 మీటర్ల లోతుల్లోకి పడిపోవడం వల్ల బోర్లు, బావులు ఒట్టిపోయి పంటలెండాయి. పంటల్ని కాపాడుకునేందుకు రైతులు లక్షలు వెచ్చించి అదనంగా బోర్లు వేశారు. పైపులు తెచ్చి రోజుకో మడికి నీళ్ల కట్టి పైర్ను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేశారు. అయినా పొట్టదశలో వరి పంటకు నీళ్లందక పంటలు దెబ్బతిన్నాయని ప్రాథమికంగా అంచనా వేశారు. సంగారెడ్డి జిల్లాలో సింగూరు, నల్లవాగు ప్రాజెక్టు ఆధారంగా 50 వేల ఎకరాల్లో వరి సాగవ్వగా ఎడమ కాల్వకు నీటిని ఇవ్వకపోవడం వల్ల 6 వేల ఎకరాల వరకు పంటెండిపోయిందని రైతులు గగ్గొలు పెట్టారు. సంగారెడ్డి, సదాశివపేట, పుల్కల్, చౌటకూర్, నారాయణఖేడ్, సిర్గాపూర్, కల్హేర్, మనూరు, కంగ్టి వంటి ప్రాంతాల్లో వరి, మొక్కజొన్న పంటలెండిపోయాయి. సిద్దిపేట జిల్లాలో నీటి ఎద్దడి వల్ల 5 వేల ఎకరాల్లో వివిద పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం దౌల్తాబాద్‌లో 275, అక్కన్నపేటలో 274, కొమురవెల్లిలో 250, సిద్ది పేట రూరల్ 65, కొండపాకలో 54, అక్బర్‌పేటభూంపల్లిలో 50, తోగుటలో 27 ఎకరాలే నష్టపోయినట్లుగా మొత్తం 1002 ఎకరాల్లోనే పంటలెండి నట్లు ప్రాథమిక అంచనాతో నివేదికలిచ్చారు. మెదక్, పెద్దశంకరంపేట, చిన్న శంక రంపేట, వెల్దుర్తి, చేగుంట ప్రాంతాల్లోనే నీటి ఎద్దడితో పైర్లెండి నష్టమేర్పడింది.



నీళ్లు లేక ఎండిన పంట..

కడగండ్లు మిగిల్చిన వడగండ్లు

ఎండలు మండి నీళ్లేక ఎండిపోగా మిగిలిన కొద్దిపాట పంటలు వడగండ్ల వానలతో దెబ్బతిని రైతులకు కడగండ్లు మిగిల్చాయి. మార్చి, ఏప్రిల్‌లో కురిసిన అకాల వర్షాలు, వడగండ్లతో వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయలు, మామిడి వంట పంటలు దెబ్బతిన్నాయి. సంగారెడ్డి జిల్లాలో 184 ఎకరాల్లో వివిద పంటలకు నష్టవాటిల్లినట్లు అంచనా వేశారు. అందులో 120 ఎకరాల్లో జొన్న, 42 ఎకరాల్లో కూరగాయలున్నట్లు నివేదిక ఇచ్చారు. జిల్లాలో మాత్రం వర్షాలు, వడగండ్ల వల్ల 500 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. సదాశివపేట మండలంలోని తంగేడుపల్లి, నాగుపల్లి, మునిపల్లి మండలంలోని బుధేరా, మేళాసంగం, జహీరాబాద్, కోహీర్, సంగారెడ్డి మండలాల్లోనూ పైర్లు నేలవాలి దెబ్బతిన్నాయి. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ ప్రాంతంలో కూరగాయలు, వరిపైర్లు దెబ్బతిన్నాయి. మెదక్, చేగుంట, చిన్న శంకరంపేట, పెద్ద శంకరంపేట, టేక్మాల్ ప్రాంతాల్లోనూ పైర్లు దెబ్బతిన్నాయి. మూడు జిల్లాల్లోనూ వందలాది ఎకరాల్లో మామిడి పిందెలు, కాయలు రాలి నష్టమేర్పడింది.

పంటల బీమా పథకం అమల్లో లేక నష్టం

ఈ యాసంగీ సీజన్‌లో పంటల బీమా పథకం అమల్లోలేకపోవడం వల్ల రైతులకు ఏలాంటి నష్టపరిహారం అందే పరిస్థితిలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్‌సీజన్ నుండి పంట బీమాను అమలు చేస్తామని చెప్పింది. యాసంగీలో మాత్రం నీటి ఎద్దడి, అకాల వర్షాల వల్ల పంటలు బాగా దెబ్బతిన్నాయి. పైగా పంట నష్టాన్ని గుర్తించే విషయంలోనూ ఆంక్షలు పెడుతున్నారు. 33 శాతం పంట నష్టమేర్పడితేనే ప్రభుత్వ లెక్కల్లోకి వస్తుందని అధికారులు చెబుతున్నారు. మండలం యూనిట్‌గా గుర్తించడం వల్ల రైతులు నష్టపోతున్నారు. వడగండ్లు, వర్షాల వల్ల దెబ్బతిన్న పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి నివేదికలివ్వాలని ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఎకరాలకు రూ.10 వేల పరిహారమే ఇస్తామని హామీ ఇచ్చారు. ఎకరంలో పంట సాగుకు రైతు కష్టం కాకుండానే రూ.25 వేలపైనే పెట్టుబడి పెడితే సర్కార్ మాత్రం పదివేలే ఇస్తామంటుంది.

తెలంగాణ భవిష్యత్‌కి విద్యార్థులే ఆస్తి

- పదిమంది ఉపాధ్యాయులకు 30 మంది విద్యార్థులా..?
- తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు భరోసా ఇవ్వండి
- మీకు అండగా నేనుంటా
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

తెలంగాణ భవిష్యత్తుకు విద్యార్థులే ఆస్తిపాస్తులని.. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జరిగిన హుస్నాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తల్లిదండ్రులు కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని బాగా చదువుకొని భవిష్యత్‌కి పునాదులు వేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కి ధీటుగా తయారు చేయాలని.. అందుకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిసున్నామన్నారు. ఉపాధ్యాయులు ఎన్నో ట్రెయిన్డ్ పరీక్షలు రాసి వచ్చారని, ప్రభుత్వం ఇంత మౌలిక వసతులు కల్పిస్తున్నా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. పది మంది ఉపాధ్యాయులు ముప్పై మంది విద్యార్థులు ఉంటే అసహేతుకంగా ఉందన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచి పోటీతత్వతన్ని పెంచేలా శ్రమపడలని. 'మీతో పాటు నేను వస్తా' అని అన్నారు. ప్రతీ గ్రామంలో తల్లిదండ్రులను కలిసి ఉపాధ్యాయులు భరోసా ఇవ్వలన్నారు. అన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని.. అందుకు మద్దతుగా తానుంటానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్‌లు చేపట్టి వారిలో ఉన్న అసంతృప్తిని తొలగించినట్టు చెప్పారు. తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, ఎంఈఓ మనీలా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన రాజీవ్ యువ వికాసం గోడపత్రికను సంగారెడ్డిలో మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని వర్గాల నిరుపేద నిరుద్యోగ యువకులకు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ పథకం కింద రూ.లక్ష వరకు రుణం తీసుకున్న వారికి 90శాతం రాయితీ రూ.2లక్షల రుణం తీసుకున్న వారికి 80శాతం రాయితీ 2 లక్షల నుంచి రూ.4 లక్షల లోపు రుణం తీసుకున్న వారికి ప్రభుత్వం 70శాతం రాయితీ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పథకంకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి కుల ఆదాయ ధ్రువపత్రాలతో ఆన్లైన్లో ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకొని ఈ హార్డ్ కాపీలను మున్సిపల్ కార్యాలయాలు ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో అందించాలని సూచించారు. ఈ పథకంపై విస్తృత స్థాయి అవగాహన కల్పించండి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు . అందులో భాగంగా గోడ పత్రికను ఆవిష్కరించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ/ గిరిజన సంక్షేమ శాఖ (ఇంచార్జి) అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామాచారి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్స్ తక్షణమే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్
- జోగిపేటలో ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా 7వ మహాసభలు





నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం జోగిపేటలోని కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ కాలనీ (శ్రీరామ ఫంక్షన్ హాల్) లో జరిగిన సంగారెడ్డి జిల్లా 7వ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏడాది విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతుందన్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి15 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. పెండింగ్స్ స్కాలర్‌షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ వేలాది కోట్ల రూపాయలు ఉన్నాయన్నారు. వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవైపు కళాశాల యాజమాన్యాలు ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్నారని వారు పేర్కొన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతి మేల మాణిక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థి లోకం సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా కుంటుపడుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. వాటిని త్రిప్పి కొట్టడానికి విద్యార్థులంతా ఏకం కావాలన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ.. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ నియమించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఎర్రోళ్ల మహేష్ ,టీ.రాజేష్ , సిఐటియు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు , శేఖర్, కిరణ్,అనిల్ , శేఖర్, రాజు, నవీన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పాలన ఫెయిల్..

పసి పిల్లల నుంచి పండు ముసలిదాకా..



- చివరకి మూగ జీవాలు కూడా క్షమించని పరిస్థితుల్లో నేడు పాలన సాగుతోంది
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు
- 20 వేల మందితో వరంగల్‌కి తరలి రావాలని పిలుపు
- సిద్దిపేటలో పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సన్నాహక సమావేశం

నవతెలంగాణ-సిద్దిపేట

పాలనపై పసిపిల్లల నుంచి పండు ముసలి దాకా.. చివరికి మూగ జీవాలు కూడ క్షమించని పరిస్థితిలో నేడు రేవంత్‌రెడ్డి పాలన ఉన్నదని.. ప్రజాపాలన పూర్తిగా ఫెయిల్ అయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నాయకులతో సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటకు 25 ఏండ్ల గులాబీ జెండా కీర్తి ఉందని.. పార్టీ పెట్టి లక్ష్యం సాధించి, ఆ లక్ష్యంతో అద్భుతమైన అభివృద్ధి సాధించి, దేశానికి ఆదర్శంగా బీఆర్ఎస్ నిలిచిందన్నారు. రేవంత్‌రెడ్డి పాలన పూర్తిగా ఫెయిల్ అయిందని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు.. భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకుంటుండు.. మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డిని క్షమించవు అని ఘాటుగా విమర్శించారు. రుణ మాఫీ చేస్తా అని సగంచేసి చేతులు ఎత్తేశాడని దుయ్యబట్టారు. వానాకాలం రైతుబంధు ఎగొట్టిన డబ్బులు రూ.13 వేల కోట్లు అయితే.. రుణమాఫీ చేసింది రూ.14 వేల కోట్లు మాత్రమే అన్నారు. అంటే రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ సగం చేశారన్నారు. రేవంత్‌రెడ్డిని తిట్టని ఊరు లేదని, అన్ని బోగస్ మాటలే అంటూ దుయ్యబట్టారు. పంటల బోనస్ బోగస్, రుణమాఫీ బోగస్, ఇన్ పుట్ సబ్సిడీ బోగస్ అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వైఫల్యంతో చేర్యాల, మద్దూరు, బచ్చన్న పేట జనగాంలో 50వేల ఎకరాల పంట ఎండి పోయిందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రంగనాయక సాగర్‌లో 1 టీఎంసీ నీళ్లు తెప్పించాను కాబట్టే సిద్దిపేట నియోజకవర్గంలో ఒక్క ఎకరం ఎండి పోలేదన్నారు. కాబట్టి ప్రభుత్వ వైఫల్యాలు.. ప్రజా వ్యతిరేకతను వరంగల్ సభలో ఎండగట్టాలన్నారు. నియోజకవర్గం నుంచి 20వేలకు పైన జన సమీకరణ ఉండాలని, వేయి మందితో పాదయాత్ర, 100 ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. పార్టీ సీనియర్ నాయకులు, నంగునూర్ మండలం ప్యాక్స్ చైర్మెన్ మహిపాల్‌రెడ్డి.. వరంగల్ సభ ఖర్చులకు తనవంతుగా రూ.25 వేలు ప్రకటించారన్నారు. అదేవిదంగా మందపల్లి గ్రామస్తులు కూలి పనిచేసే వారు స్వచ్ఛందంగా సభకు వస్తామని ప్రకటించారన్నారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రతీపల్లెలో, పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. 25 ఏండ్ల ఆవిర్భావ వేడుకలు ఒక పండగగా వెల్లివిరియాలని కోరారు. కోనాయపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు ఘనంగా చేయాల న్నారు. గత కాలం నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు.

ఆన్‌లైన్ బెట్టింగ్, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి



ఆటల్లో.. చదువులో పోటీ పడాలని, ఆన్లైన్ బెట్టింగ్, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఇటీవల జరిగిన కేసీఆర్ వాలీబాల్ టోర్నమెంట్‌కు సంబంధించి బహుమతుల ప్రధానోత్సవ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గతంలోనే కేసీఆర్ రాష్ట్రంలో ఆన్లైన్ బెట్టింగ్స్‌ను నిషేధించారని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఎంతోమంది యువత, విద్యార్థులు, ఉద్యోగస్తులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోపించారు. వీలువైన జీవితాలను బలి చేసుకోవద్దని, జీవితంలో పైకి వచ్చేందుకు బాగా కష్టపడండి చదవాలన్నారు. స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవలన్నారు. తక్కువ సమయంలో షార్ట్ కట్ మెథడ్స్‌తో ఆర్థికంగా ఎదగాలని ఆలోచనకు దూరంగా ఉండాలన్నారు. చిన్న కోడూరులో నిర్వహించిన వాలిబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఓటమి గెలుపునకు నాందని, నిరంతరం పోటీ పడాలన్నారు. గెలుపొందిన గోనేపల్లి గ్రామానికి లక్ష రూపాయాల నగదు బహుమతి, సెకండ్, థర్డ్‌రన్నర్‌గా నిలిచిన చందలా పూర్ 75వేలు, మేడి పల్లి గ్రామానికి రూ.50 వేలు నగదు బహుమతి ట్రోపీలను అందజేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. జయంతిని శనివారం పట్టణంలోని ఆర్ అండ్‌బీ కార్యాలయం పక్కన ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన సేవలు, సమాజానికి చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకల ద్వారా యువతలో సామాజిక న్యాయం, సమానత్వం పట్ల అవగాహన పెంచాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, సామాన్య ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలని విజయవంతం చేయాలని కోరారు. పుష్పాంజలి కార్యక్రమంతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, బాబూ జీవిత విశేషాలను వివరించే ఉపన్యాసాలు కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శనివారం | 05 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

-ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల్లో తదితర గ్రామాల్లో గత కొన్ని రోజులుగా నీటి సమస్య తీవ్రమైందని వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధికారులను కోరారు. నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి కొరత తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో బోరు మోటార్ వేయాలని కోరారు. తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. సుదూర ప్రాంతాల గ్రామాలు, తండాల్లో నీటి సమస్యను తీర్చాలని వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటి సస్యను పరిష్కరించాలి కోరారు.

నూతన తహసిల్దార్‌గా బి.అశోక్

నవతెలంగాణ-కొండాపూర్



ఎమ్మార్వోల బదిలీల్లో భాగంగా సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి.అశోక్ కొండాపూర్ మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ అనితను నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారిక బదిలీ అయ్యారు.

శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలి

-హిందూ, ముస్లిం మత పెద్దలతో సమావేశం
నవతెలంగాణ-మెదక్‌డెస్క్



శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలని డీఎస్పీ సత్తయ్య గౌడ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ మహేష్ గౌడ్ అధ్యక్షతన హిందూ, ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ హాజరై మాట్లాడుతూ.. రానున్న శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలను శోభయాత్రలను శాంతియుతంగా చేసుకోవాలని సూచించారు. మత పెద్దలు ఎప్పటి మాదిరిగానే శాంతియుతంగా చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, హిందూ ముస్లిం మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
నవతెలంగాణ-పటాన్‌చెరు



నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగ పడుతుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన 91 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.41 లక్షల 21 వేల విలువగల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేదలకు అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, నాయకులు నర్సింలు, సంజీవ్ రెడ్డి,జగన్, అరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-పటాన్ చెరు



రామ నవమి పర్వదినం పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని కోదండ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శుక్రవారం సాయంత్రం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులకు పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ దంపతులు, ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు అందజేశారు. ఈనెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు, కోదండ సీతారాముల కల్యాణ మహోత్సవానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులతో శుక్రవారం ఎన్నికల అధికారి శివకుమార్ ప్రమాణ స్వీకారం చేయించి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ఏ. విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వి.మహేష్, సంయుక్త కార్యదర్శిగా ఎస్. మల్లేశం, కోశాధికారిగా జె. శ్రీకాంత్, గ్రంథాలయ కార్యదర్శిగా నిజాముద్దీన్ రషీద్, క్రీడలు, సంస్కృతిక కార్యదర్శిగా టి. శ్రీనివాస్, మహిళా ప్రతినిధిగా మంజుల రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా టీ. బుచ్చయ్య, జి. సుభాష్ చందర్, జీ. నరసింహ, పి. మానిక్ రెడ్డి, కె. రాములు, ఎస్. దత్తాత్రి, జి. భాస్కర్ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తనను 9వ సారి గెలిపించిన న్యాయవాదులందరికి ధన్యవాదాలు తెలిజేశారు. తన సేవలు బార్ అసోసియేషన్‌లో కొనసాగుతూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని ప్రదేశాల్లో ఓఆర్ఎస్, మంచినీరు పంపిణీ

నవతెలంగాణ-మునిపల్లి



ఉపాధి పని ప్రదేశాల్లో మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీని చేశారు. మండలంలోని మేళసంఘం గ్రామంలో శుక్రవారం మునిపల్లి ఎంపీడీవో హరినందన్‌రావు ఆదేశానుసారం ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పని కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీరు గ్రామ కార్యదర్శి వాణి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశంలు సరఫరా చేశారు. అందుకు ఉపాధి హామీ కూలీలు హర్షం వ్యక్తం చేశారు.

చౌకధర దుకాణాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

నవతెలంగాణ-కొండాపూర్



మండలంలోని తొగర్‌పల్లి గ్రామంలో చౌకధర దుకాణం నెంబర్-8లో స్థానిక తహసిల్దార్ అశోక్ తనిఖీలు శుక్రవారం చేశారు. చౌకధర దుకాణంలో ఉండాల్సిన ఏర్పాట్లు గురించి డీలర్‌తో మాట్లాడుతూ.. చౌక ధరల దుకాణం ద్వారా ఎంతమందికి లబ్ధి చేకూరుతుందని.. ఇలాంటి సదుపాయాలు ఉన్నాయని, సరుకులు ఇచ్చే విధానం, నెలవారి ఎంత స్టాక్ వస్తుందని, ఎంత స్టాక్ వెళుతుందని, రికార్డులు, మిషన్ పనితీరు, ఇతరులు వివరాలు అడిగారు. డీలర్ మాట్లాడుతూ.. ఈ దుకాణం ద్వారా రేషన్ కార్డు ఈపాస్ మిషన్లో రేషన్ కార్డు నెంబర్ ఎంటర్ చేసి రేషన్ దారునివేలు ముద్రలతో మిషన్లు వివరాలు పూర్తిగా వచ్చాకే రేషన్ సరుకులు అందించడం జరుగుతుందని. నెలవారీగా ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందింస్తున్నామన్నారు.

ఎస్పీని కలసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. సంగారెడ్డి జిల్లా వాతావరణాన్ని ఎస్పీకి వివరించారు. వారితో పాటు మాజీ సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, చేర్యాల ప్రభాకర్, విఠల్ ఉన్నారు.

సన్నబియ్యం పంపిణీ పకడ్బందీగా పర్యవేక్షించాలి

-అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
-ప్రతీ నెల సకాలంలో సజావుగా పంపిణీ జరగాలి
-కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్, సీఎస్ శాంతికుమారి
నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారితో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతీ పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఏడాదికి సుమారు రూ.13, వేల కోట్ల భారం ఉన్నా కూడా ఆహార భద్రత కోసం ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని వెల్లడించారు. రాష్ట్రంలో 80-84శాతం మంది నిరుపేదలకు ఈ పథకం ద్వారా లబ్ది జరుగుతోందని పేర్కొన్నారు. బియ్యం పంపిణీ సజావుగా సాగేందుకు జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. రేషన్ దుకాణాల్లో నిల్వలు సమయానికి చేరేలా, డీలర్లు కార్డుదారుల సంఖ్య మేరకు సరిపడా నిల్వలు ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, ఎక్కడైనా అవినీతి, అక్రమాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 6న శ్రీరామ నవమి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలంలో దళిత, గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేయనున్నారని తెలిపారు. దీనిని పురస్కరించుకుని జిల్లాలలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పేదల ఇళ్లలో వారితో కలిసి భోజనం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. జిల్లాలో సన్నబియ్యం పంపిణీ సజావుగా కొనసాగుతోందన్నారు. నాణ్యమైన బియ్యం ఉచితంగా అందించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా సన్న బియ్యం అందని వారికి కూడా ప్రత్యేక ప్రణాళికలతో త్వరితగతిన పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సజావుగా పంపిణి జరిగేలా రేషన్ డీలర్లకు ముందస్తు సూచనలు జారీచేయడం జరిగిందన్నారు. ఆహార భద్రతా కార్డు వున్నవారందరికి బియ్యం చేరేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి , పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

15న ధర్నాను విజయవంతం చేయాలి

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు
నవతెలంగాణ-మెదక్‌డెస్క్



రెండు నెలలుగా పేరుకుపోయిన ఉపాధి హామీ బకాయిలను చెల్లించాలని, ప్రభుత్వం, అధికారలు వ్యవరిస్తున్నా తీరుకు నిరసనగా ఈనెల 15న చేయబోయే కలెక్టరేట్ ముందు ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు అన్నారు. సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ పరిశీలించి, కూలీల సమస్యలను తెలుసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పని నుంచి కూలీలను దూరం చేసే చర్యలు మానుకోవాలన్నారు. 15 రోజుల్లోగా ఉపాధి హామీ బకాయిలు ఇవ్వకుండా చట్టాన్ని ఉల్లంఘిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంచినీళ్లకు, గడ్డపారలకు ప్రభుత్వం అధనంగా పారితోషం ఇస్తానని ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. వారం లోపల ఉపాధి హామీ డబ్బులు ఇవ్వాలని, లేని యెడల కలెక్టరేట్ ముందు కూలీలతో పెద్ద ఎత్తున ధర్నాను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజయ్య, నరేష్, సతీష్, అరుణ్, యాదయ్య, సంతోష, బిపాషా, చంద్రయ్య, జోగయ్య, రామచందర్, పద్మమ్మ నర్సింలు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక దృష్టి సారించాలి

-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
-బీడీఎల్ భానూర్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ
నవతెలంగాణ-పటాన్ చెరు



మిస్సింగ్ కేసుల ఛేదనలో ప్రత్యేక దృష్టి సారించాలని, ఆన్ లైన్ బెట్టింగ్స్, సైబర్ నేరాలపై గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేలా చైతన్య పరచాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. మండలంలోని బీడీఎల్ భానూర్ పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, మిస్సింగ్ పర్సన్స్‌ను ట్రేస్ చేయాలన్నారు. ప్రతి వర్టికల్‌కు ఒక అధికారిని నియమించి, రికార్డ్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని ఎస్‌హెచ్‌ఓకు సూచనలు చేశారు. సిబ్బంది అధికారులు స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, సివిల్ తగాదాల్లో తలదూర్చకూడదు అన్నారు. సిబ్బంది అధికారులు 24/7 అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో కృషి చేయాలని అన్నారు. హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని అన్నారు. నైట్ బీట్, పెట్రోల్లింగ్ అధికారులు వీధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధాన కూడళ్లలో ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం, బోలార్డ్స్, రాంబుల్ స్ట్రిప్స్ వేయించడం, తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్ లు గుర్తించి, సూచిక బోర్డు లను ఏర్పాటు చేయాలని అన్నారు. విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, పిట్టి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సంబంధమే హత్యకు దారి

-తనను పట్టించుకోవడంలేదని హత్య
నవతెలంగాణ-జహీరాబాద్



గత రెండేండ్ల నుంచి తనతో సహజీవనం చేస్తున్నటువంటి మేతరి లక్ష్మి గత కొంతకాలంగా తనను పట్టించుకోకుండా వ్యవహరించడంతో ఆమెపై కక్ష పెంచుకొని హత్య చేసినట్లు నింధితుడు తమ ముందు అంగీకరించాడని జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మార్చి 30న కోహిర్ మండలానికి చెందిన సత్యారం రమేష్ 2023 మే నుంచి చిలమామిడి గ్రామనికి చెందిన మ్యాతరి లక్ష్మి (40)తో సహజీవనం చేస్తున్నాడు. తరువాత రమేష్ ప్రవర్తన సరిగ్గా లేనందున మ్యాతరి లక్ష్మి అతనిని దూరం పెట్టి ఇతర వ్యక్తులతో ఉంటుందన్నాడు. దీంతో రమేష్ లక్ష్మిపై కోపం పెంచుకొని ఆమెను చంపుటకు ప్రణాళిక వేసుకున్నాడు. ప్రణాళికలో భాగంగా గత నెల 29న లక్ష్మికి ఆర్‌టీఏ చెక్ పోస్ట్ దగ్గర గల కల్లు దుఖానంలో కలు తాపి ఆమెపై పెట్రోల్ పోసి చంపుటకు ప్రయత్నించగా అక్కేడే ఉన్న మ్యాతరి మరియమ్మ అడ్డు రావడంతో ప్రయత్నం విఫలమైంది. మరల మార్చి 31న ఉదయం 07.30 గంటలకు లక్ష్మి ఇంటికి వెళ్లంటంతో ఇద్దరి మద్య గొడవ జరిగి అట్టి గొడవలో రమేష్ నుంచి తప్పించుకొనుటకు అతని కండ్లల్లో ఆమె కారం పొడి చల్లగా, వెంటనే రమేష్ పక్కనే ఉన్న చిన్న 5 కిలోల ఖాళీ గ్యాస్ లిండర్‌తో ఆమె తలపై బలంగా కొట్టాడు. దాంతో లక్ష్మికి రక్తం కారండో కేకలు వేస్తు కింద పడిపోయి చనిపోయింది. ఆ కేకలు విన్న చుట్టూ పక్కన వాళ్ల వచ్చేలోపు వెంటనే రమేష్ మృతురాలి సెల్ ఫోన్ దొంగిలిచ్చుకొని అక్కడి నుంచి పారిపోయాడు. శుక్రవారం ఉదయం 09.00 గంటలకు నింధితుడు హైదరాబాద్‌కు పారిపోదామని జహీరాబాద్ ఆర్‌టీసీ బస్ స్టాండుకు రాగా నింధితుని పట్టుకొని గౌరవ జడ్జి ముందు ప్రవేశ పెట్టి విచారణలో జరుపుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ శివలింగం ఎస్సై కాశీనాథ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ కమాన్ నుంచి కృష్ణారెడ్డిపేట వెళ్లే ప్రధాన రహదారిలో రాఘవేంద్ర కాలనీ ఎదురుగా ఏర్పాటుచేసిన నూతన భారత్ పెట్రోల్ బంకును మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్టమర్లకు గౌరవం అందిస్తూ మంచి నాణ్యత ప్రమాణాలు పాటించడంతో మీ వ్యాపారం దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం నూతన బంకు నిర్వాహకులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డితో పలువురు అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, , మాజీ వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్ మాజీ సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఏనుగు కవిత శ్రీనివాస్ రెడ్డి, మున్నా, అమీన్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, టెంపుల్ చైర్మెన్ సుధాకర్ యాదవ్, పలువురు నాయకులు, కాలనీవాసులు, బంకు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున టెంపుల్ చైర్మెన్ సుధాకర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మున్నా, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాజగోపాల్ రెడ్డిని కలిసి ఆయనను అభినందించారు

పాఠశాలల్లో నమోదు పెంచే బాధ్యత ప్రధానోపాధ్యాయులదే..

-జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు
నవతెలంగాణ-సంగారెడ్డి



పాఠశాలల్లో నమోదు పెంచాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పీఎస్‌హెచ్‌ఎం లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన 2 రోజుల శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. తమ నివాస ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులను వంద శాతం నమోదు చేసే బాధ్యత ప్రతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. నమోదు అయిన విద్యార్థులందరూ ప్రాథమిక విద్యను పూర్తి చేసేలా ప్రతి ప్రధానోపాధ్యాయులు కృషి చెయ్యాల్సిన అవసరముందని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో నమోదు పెరిగితేనే పై తరగతుల్లో కూడా స్ట్రెంత్ ఉంటుందన్నారు. రోజు రోజుకు ప్రధానోపాధ్యాయులు సాంకేతిక అంశాలలో ప్రావీణ్యము పొంది, భవిష్యత్తులో సాంకేతిక విద్యను అభివృద్ధి చేయాలన్నారు. పాఠశాల నాయకత్వం, స్వయం అభివృద్ధి, విజన్ అండ్ మిషన్, బోధన అభ్యాసం ప్రక్రియ, తరగతి పరిశీలన, నవకల్పనలు, టీం బిల్డింగ్, భావోద్వేగ ప్రతిస్పందనలు, వెల్ బీయింగ్, బిల్డింగ్ పార్ట్నర్ షిప్, కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్, ఎఫ్ఎల్ఎన్ నిర్వహణ మొదలగు శిక్షనాంశాలపై ప్రధానోపాధ్యాయులు అవగాహన చేసుకొని పాఠశాలల్లో అమలు చేయాల్సిన అవసరముందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్‌గా అనురాధ వ్యవహరించగా, జిల్లా రిసోర్స్ పర్సన్లుగా అనుముల రాంచందర్, జే. బస్వయ్య, సి. జనార్దన్ లు, జిల్లా అకడమిక్ అధికారి బాలయ్య, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి హాజరయ్యారు.

ఘనంగా సెయింట్ ఆంథోనీస్‌లో అచీవ్మెంట్ అవార్డ్స్ కార్యక్రమం



నవతెలంగాణ-సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణంలోని స్థానిక శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఘనంగా అచీవ్మెంట్ అవార్డ్స్ శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. 2024 -25వ ఏడాదికి సంబంధించిన అచీవ్మెంట్ అవార్డ్స్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల డైరెక్టర్ ఈ.విజయకుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఈ.అరుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కిశెట్టి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ.. విజయం అనేది లక్ష్యం కాదు , విజయం అనేది ప్రయాణం అని అన్నారు. జీవితం అనేది గెలుపు ఓటమిల సమ్మేళనం అని అన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించిన ఉపాధ్యాయులకు, ఎల్లవేళలా తమవెన్నంటివున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి, తల్లిదండ్రులకు జీవితాంతం ఋణపడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రయిమరీ విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, ఫౌండేషన్ బ్లాక్ ఇంచార్జి ఉదయ దీప్తి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జోగినాథ స్వామి రథ శిఖర స్థాపన



నవతెలంగాణ -జోగిపేట: జోగినాథ స్వామి రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రథ శిఖర స్థాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి రథ శిఖర గుండ్లకు ఆలయం వద్ద పూజ కార్యక్రమం నిర్వహించి గుట్టపై నుండి ఊరేగింపుగా గౌని చౌరస్తా వద్దకు తీసుకు వెళ్ళి గౌనీ పై నుండి రథం పైన శిఖర స్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రథోత్సవం కమిటీ అధ్యక్షులు డాకూరి శివ శంకర్, కమిటీ నిర్వాహకులు పట్లూరి శివ శేఖర్, ఎస్. సురేందర్ గౌడ్, రామా గౌడ్, రంగ సురేష్, చింతల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఐలా అభివృద్ధికి సంపూర్ణ సహకారం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
-స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి
నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు పారిశ్రామిక వాడ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించనున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు ఐలా నూతన కార్యవర్గం కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో పరిశ్రమల యజమాన్యాలకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు యాజమా న్యాలు మరింత ముందుకు రావాలని కోరారు. స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా చైర్మెన్ సుధీర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుటుంబ రావు, జగన్, సురేందర్ రెడ్డి, మురళి, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, తిరుమల రావు, శంకర్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
3
శనివారం | 05 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

మిషన్ భగీరథ నీటి సరఫరాను పరిశీలించిన గ్రామపంచాయతీ సిబ్బంది



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా అవుతున్న అన్ని నల్లాలను పరిశీలించి స్వచ్ఛమైన నీరు సరఫరా అవుతుందా లేదా అని గ్రామ పంచాయతీ సిబ్బంది శుక్రవారం మంచినీటి పరీక్షలు నిర్వహించారు. నీటిలో మిగిలి ఉన్న క్లోరిన్ శాతాన్ని క్లోరినేషన్ టెస్ట్ ద్వారా పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజు నీటి సరఫరాలో మండలంలో అన్ని గ్రామాల్లోనూ పరిశీలించడం జరుగుతుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో మిషన్ భగీరథ హెల్పరు పరశురాం, విలేజ్ వాటర్ మెన్ రాజు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రతి నెలలో అన్ని నీటి ట్యాంకులను మూడుసార్లు శుభ్రపర్చాలని, మండల మిషన్ భగీరథ ఏఈ రెగ్యులర్‌గా పరిశీలించడం జరుగుతుందని కార్యదర్శి నరసింహులు తెలిపారు.

పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ చేయూత

- మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్



నవతెలంగాణ-మనోహరాబాద్

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని మనోహరాబాద్ మాజీ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కళ్ళకల్‌కు చెందిన లబ్దిదారుడు సునీల్ కుమార్‌కు మంజూరైన రూ.60 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ సీఎంఆర్ ద్వార పేద ప్రజలను ఆదుకుంటుందని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార లబ్దిపొంది అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఎవరైనా వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న వారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుని లబ్దిపొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారుడు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి కృష్ణ, జయమ్మ దంపతులు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తన స్నేహితుల ద్వారా తెలుసుకున్న దాత, గ్రామానికి చెందిన హంసాన్ పల్లి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబన్నికి రూ.5 వేల ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన కృష్ణ కుటుంబానికి మేమంతా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, బుర్ర మురళీ గౌడ్, పెద్దపులి సతీష్, దినేష్ రెడ్డి, బొమ్మిరాల శంకర్, బండారి నగేష్, ముత్యాలు పాల్గొన్నారు.

ఫీల్డ్ విజిట్‌కు బయలుదేరిన విద్యార్థులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి విద్యార్థులు ఫీల్డ్ విజిట్‌కు శుక్రవారం బయలుదేరారు. ప్రభుత్వమే విద్యార్థులను ఫీల్డ్ విజిట్‌కు పంపించడం జరిగిందని ఉపాధ్యాయు లు తెలిపారు. 3 టూరిస్టుల నిండా ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థుల వరకు వారితో పాటు ఉపాధ్యాయులు కూడా బయలుదేరారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-హవేళీ ఘనపూర్

క్షణికావేశంలో ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. హవేళి ఘనపూర్ పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం హవేళీ ఘనపూర్ గ్రామానికి చెందిన తాటి నరేష్ (27) మృతి చెందాడు. మృతుడు గ్రామంలో వ్యవసాయంతో పాటు మేకలు పెంచుకుంటూ జీవించేవాడు. మృతునికి భార్య నాగరాణి, ఐదేళ్ల లోపు ఇద్దరు కుమార్తెలులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉన్నారు. గురువారం రాత్రి భార్యాభర్తలు మధ్య సంసారం విషయంలో గొడవ జరిగింది. క్షణికావేశంలో రూమ్‌లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు గ్రామస్తుల సహాయంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. కిందికి దింపి మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుని తండ్రి సిద్దరాములు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఏఎస్ఐ సమీఉద్దీన్ తెలిపారు.

పీహెచ్‌సీలో పోషకాహార కిట్ల పంపిణీ



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు శుక్రవారం ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా పోషకాహార కిట్‌లను వైద్యాధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యారోగ్య అధికారి రేఖ మాట్లాడుతూ వైద్య అధికారుల చేత గుర్తించ బడిన రోగులకు నిశ్చయ పోషణ అభియాన్ పథకం వర్తిస్తుందన్నారు. టీబీ శాశ్వత నిర్మూలన లక్ష్యంగా భారత ప్రభుత్వం టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను ప్రవేశ పెట్టిందని తెలిపారు. టీబీకు చికిత్స ఉందని, సోకిన వారు ఆందోళన చెందవద్దని, సరైన సమయంలో సరైన చికిత్స పొందుతూ పూర్తిగా నయం చేసుకోవచ్చన్నారు. ఎక్కువ కాలం నుంచి దగ్గు తగ్గకుండా ఉంటే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కల్లె తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగులపల్లి శివారులో రోడ్డు ప్రమాదంలో ఢీకొన్న బస్సు, డీసీఎంలు



నవతెలంగాణ- మెదక్ డెస్క్

మండలం నాగులపల్లి శివారులో 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన డీసీఎం డ్రైవర్ కబ్రాజ్ (34) తీవ్రంగా గాయపడ్డాడు. ముందు వెళ్తున్న కంటైనర్ లారీని వేగంగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. డీసీఎం క్యాబిన్లో ఇరుక్కుపోయిన కబ్రాజ్ను స్థానికులు అతికష్టం మీద బయటకు తీశారు. అనంతరం గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్‌లో సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు.

ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే ప్రముఖ పాత్ర

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వి.సత్యనారాయణ



నవతెలంగాణ-గజ్వేల్

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి మహెూన్నతమైనదని ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వి.సత్యనారాయణ అన్నారు. గజ్వేల్ మండలం బెజుగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు జూపల్లి రాంరెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సభ అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రామ్ రెడ్డి పాఠశాలకు చేసిన సేవలు మరువలేని వన్నారు. విద్యార్థులకు నైతిక విలువల గురించి బోధించారని తెలిపారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ ఆరోగ్యాన్ని జీవించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, రాజు, నరసింహారెడ్డి, సునంద, శ్రీలత, భ్రమరాంబిక, మిత్రులు నరేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, శివకుమార్, రాజులు, నరేందర్, సాగర్, రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని రామ్‌రెడ్డి వసంత దంపతులను ఘనంగా సన్మానం చేశారు.

పేదోడి కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర వైద్య, ఆరోగ్యంలో నూతన పాలసీని తీసుకొస్తున్నాం
- రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో అంబులెన్స్ సదుపాయం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేద ఆడబిడ్డలకు అండ:
- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ కార్యాక్రమం ప్రజల నుంచి మంచి ఆదరణ వచ్చిందని, పేదవాడి కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్‌లో శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తామన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యంలో నూతన పాలసీని తీసుకొస్తామన్నారు. రహదారులపై ప్రతి 35 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ట్రామా కేంద్రాలను నెలకొల్పుతామన్నారు. రాష్ట్రంలో 7500 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తాన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది మార్పును కోరుకుంటూ తెలంగాణ సమాజానికి జవాబిదారీ తనంతో సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములుతో పాటు క్యారెక్టర్ కూడా ముఖ్యమేనని ఆయన అన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు విమర్శలు సహజమేనని మన క్యారెక్టర్ మాత్రం చివరి స్థాయిగా నిలిచిపోతుందన్నారు. గెలుపు ఓటములు సహజం మన ప్రాంతం మన గ్రామం అభివృద్ధి పథంలో నడవాలంటే అందరి సమన్వయంతో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం చాలా అవసరం అన్నారు. మహిళ సాధికారతే ధ్యేయంగా బాలిక విద్యను ప్రోత్సహిస్తూ తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ ఉన్నత చదువులు చదువుకొని స్వతహాగా బ్రతికే విధంగా బాలికలను తీర్చిదిద్దాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క విద్యార్థి విద్యావంతులు కావాలని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా నర్సాపూర్‌కు ట్రామా సిటీ స్కాన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాలను త్వరలో ప్రారంభిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేద బిడ్డలకు అండగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సన్నబియ్యం అందిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నాగేష్, ఆర్డీవో మైపాల్, తాసిల్దార్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్లు వెంకటరామిరెడ్డి, మాచునూరి రాజు యాదవ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం కాంగ్రెస్ ముఖ్య ధ్యేయం

- ఎమ్మెల్యే రోహిత్ రావు



నవతెలంగాణ-నిజాంపేట

విద్య వైద్యం అందిచడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి జై బాపు, జై సంవిధాన్‌లో మండలంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే సన్న బియ్యం, ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ 15 నెలల్లో చేసి చూపిందని కొనియడారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, వైద్య కళాశాలను కాంగ్రెస్ హయాంలో ప్రారంభించు కోవడం జరిగిందన్నారు. నిజాంపేట మండలానికి రూ.14 కోట్లలతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమాదేవి, తహసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి, డాక్టర్ హరిప్రియ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఇమాద్, సాయికిరణ్, వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం అనురాధ, బాలమణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఉత్సవాల పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాపన్నపేట

కొడుపాక గ్రామంలో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ ఆలయ ఉత్సవాల్లో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి పద్మా దేవేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో పార్ట్-బీలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలి

- ఈనెల 7న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతులతో ధర్నా
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.మల్లేశం

నవతెలంగాణ-హవేళీ ఘనపూర్ : మెదక్ జిల్లాలో పార్ట్-బీలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని, గిరిజనులకు పోడు భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కే.మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ధూప్ సింగ్ తండాలో శుక్రవారం రైతుల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం రెవెన్యూ, ఫారెస్ట్ భూముల ప్రకారం 17,942 ఎకరాల భూములు ఇతర సమస్యలతో ఉన్నాయన్నారు. సాగులో ఉన్న రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలివ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. పార్ట్ -బీ భూములను వెంటనే పరిష్కరించి ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతులు తమ హక్కుల కోసం ప్రభుత్వంపై పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతా యని గుర్తు చేశారు. ఈ నెల 7న నిర్వహించే ధర్నా కార్య క్రమానికి జిల్లా నలుమూలల నుంచి భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, గణేష్, శంకర్, బద్రు, శీను, రైతులు పాల్గొన్నారు.



తూప్రాన్‌లో డయాలసిస్ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- మెదక్ దెస్క్

తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డయాలసిస్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం ప్రారంభించారు. డయాలసిస్ కేంద్రంలో ఒక పేషెంట్‌తో మాట్లాడి తన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. . అనంతరం ఆసుపత్రి వైద్య బృందంతో వైద్యశాఖ జిల్లా ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహించారు. గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలంటే అందరి సమన్వయంతో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో జయచంద్రారెడ్డి, తహశీల్దార్ ఎస్.విజయలక్ష్మి డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ శ్రీరాం, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ లు ఎలక్షన్ రెడ్డి, భూంరెడ్డి,జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ శివదయాల్, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్ ఓ జ్ఞానేశ్వర్, తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ అమర్ సింగ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, డీఎస్పీ వెంకటరెడ్డి, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మన్నగారి భాస్కర్ రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ తాజా మాజీ తొలి చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, సిఐ రంగకృష్ణ, రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం తాజా మాజీ అధ్యక్షుడు చిట్కుల మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్, మాజీ ఎంపిపి వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెర్ల రవీంద్ర గుప్త, మాజీ కౌన్సిలర్లు కోడిప్యాక నారాయణ గుప్త, రాముని గారి శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన బాబా గౌడ్, దాయం వెంకటేశ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగా శ్రీనివాస్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బ్రహ్మాండంగా పరిపాలన చేస్తుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ వెనుకబడి పోయిందని, రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ పుంజుకుని అధికారాన్ని కైవసం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ప్రలోభ పెట్టి, ప్రజలతో ఓట్లు వేయించుకొని అధికారం దక్కించుకుని అస్తవ్యస్త పరిపాలన చేసిన సంగతి అందరికీ తెలిసిందే అని అన్నారు. ఈ సందర్భంగా బాబా గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పట్ల, ఎన్నికలలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న తీరు పట్ల ఆకర్షితులై నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. మాటలలో కాకుండా అభివృద్ధిని చేతలలో చేసి చూపిస్తున్న రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పాలన

- ఎమ్మెల్యే రోహిత్



నవతెలంగాణ-నార్సింగి

నిరుపేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని, ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు తప్ప గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎక్కడా రాలేదని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మండలంలోని శేరిపల్లిలో పర్యటించిన సందర్భంగా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్, ర్యాలీ నిర్వహించారు. సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక తహశీల్దార్ షేక్ కరీం పుష్పగుచ్ఛం అందజేసే స్వాగతం పలికారు. స్థానిక నాయకులు, అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలోని పలు సమస్యలపై ఎస్సీ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, చందూ యాదవ్, చిన్న శంకరంపేట మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మాజీ సర్పంచ్ లు తాళ్ల కృష్ణ గౌడ్, రాజిరెడ్డి, మాజీ టెలికం బోర్డు మెంబర్ అంచనూరి రాజేష్, మాజీ ఉపసర్పంచ్ చెప్యాల బాలాజీ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామాల అభివృది కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివృద్ధిపైనే దృష్టిపెట్టినట్టు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జీడిపల్లి మదిర గ్రామమైన గొల్లగడ్డలో గ్రామ పంచాయతీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు, రంగాయిపల్లి, చెట్లగౌరారాంలో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ అన్నారు. జీడిపిల్లి మదిర గ్రామం గొల్లగడ్డలో ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజి లేక ఇబ్బందులు పడుతున్నారని అందుకే ప్రజల ఇబ్బందులను తెలుసుకుని వెంటనే పనులు ప్రారంభించి ప్రజల సమస్యలను తీర్చున్నట్టు తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని తీర్చడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ యువత అధ్యక్షులు ఎస్, నవీన్, మాజీ సర్పంచ్ పంపరి నాగేష్, నాయకులు రాగం శ్రీనివాస్‌గుప్త, కాంగ్రెస్ పార్టీ యువత గ్రామ అధ్యక్షులు చందు, శ్రీనియార్ నాయకులు యాధగిరి హరికాంత్ మన్నె కళ్యాణ్, శ్రీహరిగౌడ్, నరేస్‌రెడ్డి, కాళ్ళకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, లద్దిపేర్ల శ్రీనివాస్‌గౌడ్, కడపల రాజు, రంగాయిపల్లి ఉపసర్పంచ్ నవీన్, పాల అశోక్, ప్రభాకర్‌రెడ్డి, సంతోష్ పంతులు, కార్యదర్శి లవంగ్ సత్యనారాయణలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

- ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి.



నవతెలంగాణ-శివ్వంపేట

నిరపేద కుటుంబాలకు సీఎంఆర్ఎప్ చెక్కులు ఆర్థికంగా అండగా ఉంటాయని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని భీమ్లాతండాకు చెందిన కాట్రోత్ శ్రీకాంత్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం నుండి మంజూరైన రూ.57 వేల చెక్కును ఎమ్మెల్యే సునితారెడ్డి లబ్దిదారులకు అందజేశా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య విషయంలో సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు ఆర్థికంగా ఉపషమనాన్ని కలిగిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, ప్రధానకార్యదర్శి తాటికొండ రాజ శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు గూడూరు యాదగౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, మర్రి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నువ్వుల దశరథ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన సంఘాల వినోద అనారోగ్యంతో మరణించింది. మృతురాలి ఇంటి ఆర్థిక పరిస్థితినిని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది . అది విన్న మోహన్ నాయక్ చలించిపోయారు. కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం రూ.5 వేల ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి , మాజీ ఉపసర్పంచ్, ఎంపీటీసీ బాల్ రెడ్డి మోహన్ రెడ్డి, బాజ బాబు, సాకలి ముత్తయ్య, బొమ్మన శ్రీను, సాకలి మల్లయ్య, తిర్మలయ్య రావల బాబు, సాకలి తిరుమలేష్, సాకలి రాజు, అంజయ్య, బుడాల మహేష్ గ్రామ యువకులు లీలా గ్రూప్ సభ్యులు రాజు నాయక్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నరేందర్ నాయక్, జడ్చేరువు తండా ఉపసర్పంచ్ బాబు నాయక్, మహేందర్ నాయక్ పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం

- తూప్రాన్‌లోని టీజీఆర్ఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ- మెదక్ దెస్క్



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య, సమపాళ్లలో మెనూ అందించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముందుకు తీసుకపోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. తూప్రాన్ టోల్ ప్లాజా దగ్గర ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ బాలుర పాఠశాలలో విద్యార్థులు మంత్రికి బ్యాండ్ భాజాలతో ఎస్కార్ట్ చేస్తూ, సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలోని డైనింగ్ హాల్లో విద్యార్థులతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి, మెనూ పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యా సామర్థ్యాలను, ప్రశ్నలతో జవాబులతో పరీక్షించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? పాఠశాలల్లో వసతులు సరిగా ఉన్నాయా? సంబంధిత విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి సానుకూల సమాధానం రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మంచిగా చదువుకుని వృద్ధిలోకి వచ్చి ఇటు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తల్లితండ్రులు, సమాజం గర్వించే విధంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి, భూంరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్, ఎంఈఓ పర్వతి సత్యనారాయణ, ప్రిన్సిపల్ పి.బి.మురళి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తహశీల్దార్ ఎస్.విజయలక్ష్మి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలు కొంసాగించాలి

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మను చౌదరితో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు శుక్రవారం సమావేశం అయ్యారు. నియోజకవర్గంలోని చిన్నకోడూరులో పొద్దుతిరుగుడు సాగు చేసిన రైతులు ఆందోళనలో ఉన్నారని.. కొనుగోలు కేంద్రా లు కొనసాగించేలా చొరవ చూపాలని కలెక్ట ర్‌ను కోరారు. అదేవిదంగా నియోజక వర్గంలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా భూసేకరణ విషయంలో జాప్యం జరుగుతుందని, వెంటనే పెండింగ్‌లో ఉన్న కాలువల భూసేకరణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఈ యాసంగి పంటకు రూ.50వేల ఎకరాల సాగు నీరు అందిందని.. ఇంకా ఆయకట్టు పెంచే దిశగా భూసేకరణ చేయాలని దాంతో రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు.

కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ సూర్యవర్మ

నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లా కలెక్టర్ మను చౌదరిని జిల్లా ఆర్టీఏ (రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ) మెంబెర్ మరియు సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్యవర్మ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తనను జిల్లా ఆర్టీఏ (రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ) మెంబెర్ గా నియమించినందుకు కలెక్టర్‌ను కలిసినట్లు తెలిపారు. రోడ్డు భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, యువతకు ప్రతినెలా తప్పకుండా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, పోలీసు వ్యవస్థకి, ప్రజలకి వారధిలా ఉండాలని కలెక్టర్ సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్ల పట్ల కేంద్రం తీరును వ్యతిరేకిస్తున్నాం

నవతెలంగాణ-సిద్దిపేట

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన పెన్షన్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్టేట్ గవర్నమెంట్ పెన్షన్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జిల్లా నరసింహులు, ప్రధాన కార్యదర్శి బోరెడ్డి మధుసూదన్ రెడ్డి, జి సత్తయ్యలు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ పెన్షనర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని విమర్శిం చారు. పెన్షనర్లకు నూతన వేతన సవరణ సిఫార్సులు వర్తించకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జనవరి 2026 కంటే ముందు పదవి విరమణ పొందిన వారు, ఆ తర్వాత పదవి విరమణ చేయనున్నవారు ఇద్దరినీ వేర్వేరుగా పరిగణించా లనుకోవడం సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమన్నారు. పెన్షనర్ల ప్రయోజ నాలను నష్టపరిచే కేంద్ర ప్రభుత్వ వైఖరిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జోగుబిక్షపతి,నాగేందర్, శ్రీనివాస్, దారం మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

మైనర్స్ అసభ్యకరమైన వీడియోలను పోస్టు చేస్తున్న వ్యక్తి రిమాండ్‌కు..



నవతెలంగాణ-మిరుదొడ్డి

మైనర్లకు సంబంధించిన అసభ్యకరమైన వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు దుబ్బాక సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన పుట్ట అనిల్ గత కొన్ని రోజుల క్రితం తన ఫోన్ ద్వారా మైనర్ల లైంగిక వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నాడన్నారు. దాంతో సైబర్ సెక్యూరిటీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విచారించగా.. నేరం ఒప్పుకున్నాడన్నారు. దాంతో అతని మొబైల్ ఫోన్, సిమ్‌కార్డ్, డివిడి స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్టు తెలిపారు.

జగ్జీవన్‌రాం జయంతిని విజయవంతం చేయండి



నవతెలంగాణ-సిద్దిపేట

భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని, ఆ మహనీయుని వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహించడం గర్వంగా ఉందనీ జగ్జీవన్‌రాం సంక్షేమ సంఘం అధ్యక్షులు బయ్యారం ఇస్తారీ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ నుండి బ్లాక్ ఆఫీస్ చౌరస్తాలో గల జగ్జీవన్ రాం విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం సమావేశం నిర్వహించుకుంటామని తెలిపారు. ఆయన జన్మదిన సందర్భంగా నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ పాల్గొన్న యువకులు అందరూ 10 గంటల వరకు అక్కడికి చేరుకోవాలని, క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్టు సభ్యులకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. జయంతి వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జువ్వన శంకర్, పెర్క పర్శరాములు, పుట్ల యాదగిరి, సుంచు రమేష్, మాదాసు బాబు పాల్గొన్నారు.

ముదిరాజ్ జాతిపట్ల సీఎం వివక్ష

నవతెలంగాణ-సిద్దిపేట



రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ముదిరా జులపై వివక్ష కొనసాగుతున్నదని సుప్రీంకోర్టు అడ్వకేట్ డి.ఎల్ పాండు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ముస్తాబాద్‌లో జరిగే ముదిరాజ్ సమావే శానికి వెళ్తున్న డిఎల్ పాండుని సిద్దిపేట ముదిరాజులు కలిసి శాలువాతో సన్మా నించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు అడిగే ప్రశాంత్, జిల్లా నాయ కులు వెంకటేశం, పొన్నాల శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ముదిరాజులకు ప్రత్యేక హామీ ఇచ్చారని.. ముదిరాజులను బిసి డి నుండి బీసీఏలోకి మారుస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచి.. తీరా బాధ్యతలు చేపట్టాక ముదిరాజుల అంశం మరిచిపోయారన్నారు.ఊసేఎత్తడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పదోన్నతిపై వెళ్లిన చంద్రశేఖర్‌కు సన్మానం



నవతెలంగాణ-మిరుదొడ్డి

మోతే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ టీచర్ చంద్రశేఖర్ జూనియర్ కళాశాల లెక్చరర్‌గా పదో న్నతి పొందడం ఎంతో సంతోషకరమని మండల విద్యాధికారి అంజయ్య, తాజా మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అన్నారు. అక్బర్‌పేటభూంపల్లి మండలం మోతే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఉన్నత పదోన్నతలు పొందడం ఎంతో సంతోషకరమన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించి మంచి మార్గాన్ని చూపిన చంద్రశేఖర్ సేవలు మోత గ్రామస్తులు మరువలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ శ్యామల, టీచర్ రాజయ్య, మల్లేశం, రాజేశ్వర్, రంజిత్, భూపాల్, ప్రభాకర్, మంగ శీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నూజీవీడు సీడ్స్ వారి క్షేత్రస్థాయి పరిశీలన

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో రైతు అంజగౌడ్ సాగుచేసిన నూజువీడు సీడ్స్ వారి క్యాప్సూల్ ఎస్ఎంహెచ్ 4786 మొక్కజొన్న పంట వద్ద ఆ కంపెనీ ప్రతినిధులు శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి ప్రవీణ్‌రెడ్డి ఈ రకం పంట గురించి రైతులకు వివరించారు. నూజీవీడు సీడ్స్ 50 ఏండ్లుగా రైతులకు నూతన మరియు ఆధునిక సాంకేతిక అందిస్తున్నదన్నారు. నూతనం వంగడం క్యాప్సూల్.. గాలి, వర్షాలకు కిందపడకుండా ఉంటుందన్నారు. కంకి చివరి వరకు గింజలతో నిండి వుంటుందన్నారు. పంట నలుమూలల ఏకరీతి కంకులు, అధిక ఓల్పిడి శాతం వుండటం వలన రైతులకు దిగుబడి వస్తుందని వివరించారు. కాబట్టి రైతులు ఈ వంగడాన్ని సాగుచేసి లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ రైతు సేవా కేంద్రం డీలర్ లాల్‌యాదవ్, ఫీల్డ్ మార్కెటింగ్ రంజిత్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు

'ఏప్రిల్'ను మహానీయుల జయంతుల మాసంగా ప్రకటించాలి

తెలంగాణ మాలమహానాడు నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం వెంకటేష్



నవతెలంగాణ-చేర్యాల

ఏప్రిల్ నెలను మహనీయుల జయంతుల మాసంగా ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ మాల మహానాడు నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం వెంకటేష్ కోరారు. చేర్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో వచ్చే జాతి మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ జయంతులను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ నెలలోనే జగ్జీవన్‌రావు, జ్యోతిరావు పూలే, అంబేద్కర్ పుట్టినరోజులు ఉన్నన్నాయన్నారు. సామాజిక చైతన్యమూర్తుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తే.. ఆనాటి సమాజంలోని పీడన, అంటరానితనం, అసమానతలు వంటి దుర్మార్గపు రుగ్మతలను రూపుమాపడానికి చేసిన త్యాగాల చరిత్ర భావితరాలకు తెలియజేయడానికి ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, యువకులు, బుద్ధిజీవులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు జయంతుల కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు.

సత్వర ఉపాధికి డిప్లొమా..



- నాలుగేళ్లలోనే ఉపాధి అవకాశలు
- దాంతో డిప్లొమా కోర్సులకు పెరుగుతున్న ఆదరణ
- పది తర్వాత పాలిటెక్నిక్ డిప్లొమా ద్వారా విద్యార్థులకు చక్కటి అవకాశం
- ఇంజనీరింగ్, వ్యవసాయ, పశువైద్య, ఉద్యానవన పాలిటెక్నిక్ కోర్సులకు ఉమ్మడి పరీక్ష
- మే 13న టీజీ పాలిసెట్ పరీక్ష

నవతెలంగాణ-నంగునూరు

పదో తరగతి పరీక్షలు ముగిశాయి. తాము ఏయే కళాశాలలో చేరాలి. ఏయే కోర్సులు చేయాలనే విషయంపై విద్యార్థుల్లో అయోమయం నెలకొని ఉంటుంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేందుకు డిప్లొమా కోర్సులు ఓ వరం. పాలిసెట్ రాసి ర్యాంకు సాధిస్తే తక్కువ ఖర్చుతో సాంకేతిక నైపుణ్యాలను పొందవచ్చు. నాలుగేళ్లలో ఉద్యోగఅవకా శాలకు బాటలు వేసుకోవచ్చు. డిప్లొమా కోర్సు చదివిన అనంతరం నేరుగా ఇంజనీరింగ్ కోర్సు బీటెక్ ద్వితీయ సం వత్సరంలో ప్రవేశం పొంది చదువుకునేందుకు అవకా శాలు ఉంటాయి. పదో తరగతి విద్యార్థులు ఇప్పటినుంచే తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్తే సత్ఫలితాలు సాధించవచ్చు.

పదో తరగతి తర్వాత ఇంజనీరింగ్, టెక్నికల్ కోర్సుల్లో చేరి సత్వర ఉపాధి పొందేందుకు పాలిటెక్నిక్ డిప్లొమా చక్కటి మార్గం. ఆయా డిప్లొమా కోర్సులు పూర్తయ్యాక సంబంధిత రంగాల్లో ఉపాధి అవకాశాలు సొంతం చేసుకోవచ్చు. అంతేకాకుండా ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశమూ పొందొచ్చు. దీంతో పదో తరగతి తర్వాత ఎక్కువ మంది పాలిటెక్నిక్ కోర్సులను ఎంచుకుంటారు. తాజాగా తెలంగాణలో పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష టీజీ పాలిసెట్-2025 (పాలిటెక్నిక్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నేపథ్యంలో.. టీజీ పాలిసెట్ వివరాలు,పరీక్షవిధానం,డిప్లొమా కోర్సులు, ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలపై ప్రత్యేక కథనం..

పాలిటెక్నిక్‌తో ఉజ్వల భవిత..

తాజాగా 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్‌ల్లో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి పాలిసెట్ నోటిఫికేషన్ విడుదలైంది. పాలిసెట్‌లో వచ్చే ర్యాంకు ఆధారంగా మూడేళ్ల, రెండేళ్ల వ్యవధిలోని వివిధ డిప్లొమా కోర్సుల్లో చేరవచ్చు.

ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు...

ఇంజనీరింగ్, టెక్నికల్ విభాగాల్లో ఆయా బ్రాంచ్‌లలో మూడేళ్ల డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పాలిసెట్‌లో ర్యాంక్ ఆధారంగా వీటిలో ప్రవేశం కల్పిస్తారు. ఈ కోర్సుల్లో సివిల్, ఆర్కిటెక్చరల్ అసిస్టెన్స్ షిప్, మెకానికల్, ఆటోమొబైల్, ఈఈఈ, ఈసీఈ, ఈఐఈ, సీఎస్ఈ, మైనింగ్, కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్, హోమ్ సైన్స్, మెటలర్జికల్, కెమికల్, ప్రింటింగ్, ప్యాకేజింగ్, ఏఐ-ఎంఎల్, క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ బిగ్ డేటా, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ అండ్ సెక్యూరిటీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ వీడియో ఇంజనీరింగ్, బయో మెడికల్ ఇంజనీరింగ్, లెదర్ అండ్ ఫ్యాషన్ టెక్నాలజీ, లెదర్ అండ్ ఫుట్వేర్ టెక్నాలజీ, టెక్స్టైల్ టెక్నాల జీలలో డిప్లొమా కోర్సులు ఉన్నాయి.

వ్యవసాయ డిప్లొమా..

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో అగ్రికల్చర్ డిప్లొమా, ఆర్గానిక్ అగ్రికల్చర్ డిప్లొమాల్లో రెండేళ్ల వ్యవధి కోర్సులతో పాటు, డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ మూడేళ్ల వ్యవధి కోర్సులో పాలిసెట్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు.

పశువైద్య డిప్లొమా..

పీవీ నరసింహరావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలోని రెండేళ్ల ఎనిమల్ హజ్బెండరీ పాలిటెక్నిక్ కోర్సులో పాలిసెట్ ర్యాంకు ఆధారంగానే ప్రవేశాలు కల్పిస్తారు

ఉపాధి అవకాశాలు..

ఇంజనీరింగ్, రోడ్డు భవనాలు, ఎయిర్లైన్స్, మెట్రో, రవాణాశాఖ, ఆర్టీసీ, ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కం, బీహెచ్ఈఎల్, ఎన్టీపీసీ, ఆర్మీ, నేవీ, సింగరేణి, కార్పొరేట్ సంస్థలతోపాటు సాఫ్ట్వేర్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. పరిశ్రమల్లో సూపర్వైజర్ స్థాయిలో నెలకు రూ.20 వేల వరకు వేతనంతో కొలువులు దక్కుతాయి.

ఉద్యానవన డిప్లొమా..

కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రెండేళ్ల డిప్లొమా ఇన్ హార్టికల్చర్ కోర్సుల్లో సీట్ల భర్తీకి కూడా పాలిసెట్ ర్యాంకు నే పరిగణనలోకి తీసుకుంటారు.

విద్యార్హతలు..

పదో తరగతి ఉత్తీర్ణులవ్వాలి. 2025లో పదో తరగతి పరీక్షలు రాస్తున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

వయోపరిమితి..

వ్యవసాయ(అగ్రికల్చర్), ఉద్యానవన(హార్టికల్చర్), పశు వైద్య(వెటర్నరీ) డిప్లొమా కోర్సులకు అభ్యర్థుల వయసు 2025, డిసెంబర్ 31 నాటికి 15-22 ఏళ్ల మధ్య ఉండాలి.

150 మార్కులకు పరీక్ష..

తెలంగాణ పాలిసెట్‌ను నాలుగు విభాగాల్లో నిర్వహిస్తారు. గణితం(60 ప్రశ్నలకు 60 మార్కులు), భౌతిక శాస్త్రం(30 ప్రశ్నలకు 30 మార్కులు), రసాయన శాస్త్రం(30 ప్రశ్నలకు 30 మార్కులు), జీవశాస్త్రం(30 ప్రశ్నలకు 30 మార్కులు) నుంచి ప్రశ్నలు వస్తాయి. అన్ని బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు ఉంటాయి. ఆయన సమాధానాన్ని గుర్తించాలి. మొత్తం 150 ప్రశ్నలకు(150 మార్కులు) రెండున్నర గంటల వ్యవధిలో పరీక్ష జరుగుతుంది. ఈ పరీక్షను పెన్-పేపర్ విధానంలో నిర్వహిస్తారు.

వీటికి బయాలజీ తప్పనిసరి..

వ్యవసాయ అనుబంధ కోర్సులైన వ్యవసాయ డిప్లొమా, పశువైద్య డిప్లొమా, ఉద్యానవన డిప్లొమా కోర్సుల్లో చేయాలనుకునే వారికి బయాలజీ విభాగంలో అదనంగా పరీక్ష ఉంటుంది. బయాలజీ విభాగంలో పరీక్ష రాయకపోతే వ్యవసాయ అనుబంధ కోర్సుల్లో ప్రవేశానికి అనుమతి ఉండదు.

దరఖాస్తు విధానం..

ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఈనెల 19 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ. రూ.100 ఆలస్య రుసుంతో 21 వరకు, రూ.300 ఆలస్య రుసుంతో 23 వరకు గడువు ఉంది. టీజీ పాలిసెట్ పరీక్ష 2025 మే 13వ తేదీన నిర్వహిస్తారు.

ఫీజు వివరాలు..

- ఎస్సీ, ఎస్టీలకు : రూ.250
- బీసీ, జనరల్ కేటగిరీకి :రూ.500

వేరువేరుగా ర్యాంకులు..

ఫలితాల ప్రకటనలో ఎంపీసీ ర్యాంకు, ఎంబైపీసీ ర్యాంకులు రెండింటిని వేర్వేరుగా ప్రకటిస్తారు.ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి పరీక్ష రాసిన వారికి ఎంపీసీ ర్యాంకులను, ఇంజనీరింగ్, వ్యవసాయ అనుబంధ కోర్సుల అభ్యర్థులకు ఎంబైపీసీ ర్యాంకులను కేటాయిస్తారు.

ఉన్నత విద్య అవకాశాలు..

ఈ-సెట్ ర్యాంకు ఆధారంగా నేరుగా బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చు.

డిప్లొమా కోర్సులకు మంచి డిమాండ్



పాలిటెక్నిక్ కోర్సులకు డిమాండ్ ఉంది. కోర్సులు పూర్తి చేస్తే మంచి ఉద్యో గాలు సాధించవచ్చు. పదో తరగతి పూర్తయిన వెంటనే అదే సిలబస్ కష్టపడి చదివితే సులభంగా పాలిటెక్నిక్‌లో సీటు పొందడానికి అవకాశం ఉంటుంది. ఉన్నత చదువులకు అవకాశం లేని యువత డిప్లొమా పూర్తి చేసి ఏదైనా ఉద్యోగం చేయడానికి మార్గాలు ఉంటాయి. ఉద్యోగం చేస్తూనే ఇంజనీరింగ్ కోర్సునూ పూర్తి చేయవచ్చు.

\- అలుగోజు గోవర్ధన్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ పాలిటెక్నిక్

కాల్వల అనుసంధానం త్వరగా పూర్తి చేయాలి

- వచ్చే వానాకాలం, యాసంగికీ సాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



నియోజకవర్గంలో ఈసారి యాసంగికి తలెత్తిన సమస్యలు వచ్చే వానకాలం, యాసంగి పంటకు ఉండకుండా చూడాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈసారి యాసంగి పంటకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తా యని, అధికారుల సమన్వయంతో తాత్కాలిక కాలువ ఏర్పాటు కావడం వలన కొంత ఇబ్బందులు తొలిగాయన్నారు. వచ్చే యాసంగి పంట వరకు శాశ్వతంగా కాలువ ఏర్పాటు కావాలని, అందుకు ప్రణాళి కలు చేపట్టాల న్నారు. ఈసారి 50వేల ఎకరాలకు సాగు నీరు ఇచ్చామని, పెరిగిన ఆయకట్ట దృష్ట్యా ఆర్‌డి -7, 8, 9 కాలువలు త్వరితగతిన పూర్తి చేయాలని, రంగనా యక సాగర్, మల్లన్నసాగర్ అనుసంధానం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పెండింగ్ పనులు, పెండింగ్ కాలువలు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలని కోరారు. చందలాపూర్ లిఫ్ట్ పనులు, కస్తూరిపల్లి, గోపులాపూర్ చెక్‌డ్యామ్ పనులు ప్రారంభం చేయాలన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసి ఘనపూర్ పంప్ హౌస్ ప్రారంబానికి సిద్ధం చేయాలని కోరారు. సిద్దిపేట నియోజకవర్గంలో పలు గ్రామాల సాగు నీటి సమస్యల అడిగి తెల్సుకున్నారు. రైతులకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 260 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే హరీశ్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ కృషితో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో నియోజకవర్గంలో యాసంగిలో సైతం పంటలు పండుతున్నాయన్నారు. ఒక్క గుంట కూడా ఎండకుండా ఈరోజు పంటలు పండుతున్నాయంటే అది కాళేశ్వరం సాధించిన విజయమే అన్నారు. 25 ఏండ్ల క్రితం తాగునీటికి సిద్దిపేట ప్రజలు అష్ట కష్టాలు పడ్డారని.. నాడు నీళ్ల సమస్య తో సిద్దిపేటకు పిల్లను ఇవ్వాలంటే భయపడ్డారన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లాలు బిగించి, ఆడబిడ్డ బిందె పట్టుకొని ఇంటి బయటకు రాకుండా తాగునీరు ఇచ్చామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి.. రాష్ట్రం ఆగం అయ్యిందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో అన్ని రంగాలు దెబ్బ తిన్నాయన్నారు. ప్రతీ హామీని విస్మరించా రన్నారు. కాగా సిద్దిపేటకు మళ్ళీ పూర్వ వైభవం వస్తుంది.. 'మీరే నా బలం, అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటా' అని అన్నారు.





కాంగ్రెస్ పేదల ప్రభుత్వం..

నవతెలంగాణ-మర్కుక్

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి అన్నారు. మర్కుక్ మండల కేంద్రంతో యూసఫ్‌ఖాన్‌పల్లి, శివారు వెంకటాపూర్, పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు జై భీమ్ జై బాపు ,జై బీం, జై సంవిదాన్ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకం పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దొడ్డు బియ్యం పక్క దారిన పడుతున్న సమయంలో ఈ సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు సాయిరెడ్డి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మొండి బిక్షపతి, కృష్ణ, నర్సింలు, రవి, గోవర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బీర్బల్ సింగ్ ,నర్సింలు, అన్వర్ ,అనిల్, అరవింద్ తదితరులున్నారు.

చదువుతోపాటు క్రీడలూ ఎంతో అవసరం

- గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్



పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తేనే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం ఆట వస్తువులు పంపిణీ చేశారు. రాయపోల్ ఎస్ఐ కేజీబీవి పాఠశాలను సంద్శించినప్పుడు విద్యార్థులకు క్రీడాసామాగ్రి లేవని ఎస్‌వో తెలుపారు. దాంతో ఎస్ఐ స్పందించి తన స్నేహితురాలు.. ఎన్ఆర్ఐ సాఫ్ట్‌వేర్ సిహెచ్ ప్రశాంతి రెడ్డికి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోగా.. ఆమె వెంటనే పదివేల విలువ గల క్రీడా సామాగ్రి అందజేశారు. ఆ క్రీడా సామాగ్రిని ఏసిపి పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు ఆటలు సమానంగా చూడాలన్నారు. శారీరకంగా మానసికంగా ధృఢంగా ఉండాలని.. ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. విద్యార్థులకు ఆటవస్తువులు పంపించిన ప్రశాంతిరెడ్డిని అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణిస్తే మానసికంగా శారీరకంగా ధృఢంగా ఉండటంతోపాటు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. చదువుకు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళలు, పిల్లల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, కేజీబీవీ ఎస్ వో సుగంధ లత,ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనిషి మనుగడలో విద్యార్థి దశ కీలకం

- గజ్వేల్ సిఐ బి. సైదా, ట్రాఫిక్ సీఐ మురళి
- మంజీరా కాన్సెప్ట్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



మనిషి మనుగడలో విద్యార్థి దశ చాలా కీలకమైందని గజ్వేల్ సిఐ బి. సైదా, ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని మంజీరా కాన్సెప్ట్ స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగున్నాయన్నారు. షీ టీమ్ ప్రాముఖ్యత, మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టం, బాల్య వివాహాలు వల్ల కలిగే పరిణామాల గురించి ప్రతీ ఒక్కరూ తెల్సుకోవాలన్నారు. ఈవ్‌టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా పరిణామాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాలు, సైబర్ ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. భరోసా సెంటర్లో పోక్సో కేసుల్లో 18 ఏండ్లలోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి తెలిపారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, తదితర అంశాలు, చట్టాల గురించి వివరించారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 లేదా.. సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 లేదా 8712667434, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498కు లేదా మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 87126674355కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంబదాస్, మెట్టయ్య చౌదరి, కరస్పాండెంట్ అంబదాస్, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది శ్రీరాములు, ఏఎస్ఐ, కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం



నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్రంలో రేషన్ కార్డు లబ్దిదారులైనా పేద ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో సన్నబియ్యం శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు కడుపునిండా మూడు పూటలు అన్నం పెట్టాలనే సంకల్పంతో దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. బీజేపీ నాయకులు సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని ప్రగల్భాలు పలుకు తున్నారు. అదే నిజమే అయితే ఇన్ని రోజులు ఎందుకు దేశ ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యం పక్కదారి పట్టిన సంగతి తెలిసిందే అన్నారు. అలా జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. బీజేపీ నాయకులు ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోని మూడు పూటలు కడుపునిండా తినలాని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పాపని నరేష్, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు రాగి దుర్గయ్య,శాతం రాము,గ్రామ బూత్ అధ్యక్షులు పాపని అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాలపై సమావేశం



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

మహనీయుల జయంతి ఉత్సవాలపై హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాలులో దళిత, బహుజన, ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా లింగాల సాయన్న, కో కన్వీనర్‌లుగా కొమ్ముల భాస్కర్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, తందూరి ఎల్లయ్య, కండే సుధాకర్, కొయ్యడ కొమురయ్య, బొజ్జ హరీష్, బత్తుల శంకర్ బాబు, కొడముంజ రమేష్, గడిపే సింగరి, పొన్నాల వినోద్, సయ్యద్ ఇంతియాజ్, గుగులోతు శివరాజ్ నాయక్ , పొన్నాల అశోక్ ,గాదాసు రాంప్రసాద్, తిప్పర్తి శ్రీనివాసులు గౌరవ సలహాదారులుగా లైబ్రరీ చైర్మన్ కేడం లింగమూర్తి, గాదెపాక రవీందర్, ఏనగందుల లక్ష్మీనారాయణ, వరియోగుల అనంతస్వామి, కోఆర్డినేటర్ ముక్కెర సంపత్, సాంస్కృతిక కార్యదర్శులు గడిపే బాలయ్య, గడిపే చిన్న బాలు, కనకం వెంకట్‌లను ఎన్నుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 05 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

అమ్మ ఆదర్శ కమిటీలతో పాఠశాలల అభివృద్ధి



నవతెలంగాణ-కొండపాక

ప్రభుత్వం ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ కమిటీలతో పాఠశాలల్లో అభివృద్ధి పనులు జరిగి సర్వాంగ సుందరంగా తయారయ్యాయని డీఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. కొండపాక మండలం దుద్దెడ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే చదువుతో పాటు ఆటాపాటలు అందిస్తే సృజనాత్మక పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య అందుతుందని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎంఎన్ఓ పెద్దివిటల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలయ్య విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

- పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన గోదాల భాస్కర్ రెడ్డి తల్లి సరోజన మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి.. గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డితో కలసి శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో గ్రామ పెద్దలు ఆరుట్ల యాదవ రెడ్డి, దయాకర్ రెడ్డి , గోదల ఇంద్రసేనారెడ్డి, మాజీ ఉపసర్పంచ్, జూపల్లి భాస్కర్, జూపల్లి మధు, కొలిపాక మల్లేశం,మంత్రి సత్యనారాయణ ,జూపల్లి బంగారి పోకల రామచంద్రమ్ కుమ్మరి మల్లేశం కదుర్ల రాజు తదితరులు ఉన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోండి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2017-18 నుంచి 2020-21 విద్యా సంవత్సరం వరకు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థినీలు ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. ఉపకార వేతనాల కోసం ఈనెల 11 తేదీ వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్కాలర్షిప్ స్టేటస్ ఫామ్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ బుక్ జిరాక్స్, కళాశాల మొదటి, రెండవ, మూడవ సంవత్సరం కు సంబంధించిన అడ్మిషన్ ఫీజ్ చెల్లింపు రిసిప్ట్‌లు జతపరచాలని సూచించారు. ఈ దరఖాస్తును కళాశాల స్కాలర్షిప్ విభాగం అధికారికి అందించాలని కోరారు.

డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-చేర్యాల

మద్దూరు మండల పరిధిలోని కమలాయపల్లి, అర్జున్‌పట్ల గ్రామాలను చేర్యాల మండల పరిధిలోకి కలపడానికి కృషి చేసిన డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని చేర్యాలలోని ఆయన నివాసంలో శుక్రవారం ఆ రెండు గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొలుపుల నరసయ్య కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి, లింగంపల్లి చంద్రశేఖర్, పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొలుపుల రాజేష్, కొలుపుల భాగ్య మల్లయ్య, మాజీ సర్పంచ్ రామచంద్రం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోతరాజు స్వామికి రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం పాల్గొన్నారు..

భవన నిర్మాణం కార్మిక సంఘం సెక్రెటరీగా శివలింగ కృష్ణ



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా ఏఐటీయూసీ యూనియన్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సెక్రెటరీగా గజ్వేల్ పట్టణంలోని మల్లన్నసాగర్‌కు చెందిన శివలింగ కృష్ణ ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా రెండో మహాసభల్లో ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సెక్రెటరీగా ఎంపిక చేసిన భవన నిర్మాణ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మార్కెట్ ప్రవీణ్‌కుమార్ ఈ విషయాన్ని తెలిపారు. సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మందపవన్, ఏఐటీయూసీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణపురం లక్ష్మన్నకు శివలింగ కృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాల్లో భవననిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి తన వంతు సేవలను అందిస్తానన్నారు.

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా రాజయ్య



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా నారాయణరావుపేట మండల పరిధిలోని గోపులాపూర్ గ్రామానికి చెందిన కురటి రాజయ్యను నియమించినట్టు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సూర్యవర్మ, డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్, పీసీసీ కిసాన్ సెల్ కార్యదర్శి నాయిని నర్సింహారెడ్డిలు తెలిపారు. శుక్రవారం నియామక పత్రాన్ని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. నూతనంగా నియామకమైన రాజయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన సూర్యవర్మకు, ఇప్పించిన మీసం నాగరాజ్ యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందపల్లి సంపత్, ఛాందు పాషా, కనకయ్య, బాలరాజ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.


పెదోళ్ళ కడుపు నింపే సర్కార్ సల్లగుండాలి



నవతెలంగాణ-తొగుట

పెదోళ్ళ కడుపు నింపే సర్కార్ సల్లగుండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి అన్నారు. మండలంలోని ఘనపూర్ గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. పొయ్యి మీద సన్న బియ్యం పొయ్యి కింద సబ్సిడీ గ్యాస్ వల్ల పేదలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. పేదల కడుపు నింపే సర్కార్, కాంగ్రెస్ ప్రభుత్వం చల్లగా ఉండాలని ప్రజలు దీవిస్తున్నరని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పరశురాములు గౌడ్, పి.ఎల్లారెడ్డి, స్వామి, భోధ నం శ్రీను, పంచాయతీ కార్యదర్శి మాధవి, నాయకులు గుర్రం తిరుపతి రెడ్డి, మల్లేశం, డీలర్ బాల్ రెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో గత రెండేండ్లుగా ప్రధానోపాధ్యా యురాలుగా సేవలందించి శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన కోటగిరి ఎల్లమ్మ, నారాయణ దంపతులను తాజా మాజీ ఎంపీటీసీ ఎలికట్టె శివశంకర్ గౌడ్ ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయురాలు ఎల్లమ్మ పాఠశాలలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా పాఠశా లలో సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఆమె చేసిన సేవలను కొనియాడుతూ.. ఆమె శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంవిధాన్ పాదయాత్ర



నవతెలంగాణ-కొండపాక

కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ-మనందరి బాధ్యత.. దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుతూ కొండపాక మండలంలో శుక్రవారం యాత్ర నిర్వహించారు. మండలంలోని దుద్దెడ, వెలికట్ట, కొండపాక, చిన్నకిష్టాపూర్ తదితర గ్రామాల్లో యాత్ర కొన సాగింది. కార్యక్రమంలో కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు వాసరి లింగారావు, విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, మండల ఇన్చార్జి కోఆర్డినేటర్ రెడ్డమైన రవీందర్, కనకరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం పీఎస్ఎస్ డైరెక్టర్ సురేందర్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.



వడగళ్లతో రైతన్నకు తీవ్ర నష్టం

- వరిలో గింజలన్నీ రాలి.. గడ్డి మాత్రమే మిగిలింది
- ప్రభుత్వమే ఆదుకోవాలి : బాధిత రైతుల వేడుకోలు



నవతెలంగాణ-గజ్వేల్

నకిలీ విత్తనాల నుంచి మొదలు.. చివరికి ధాన్యం తూకం వేసి అకౌంట్లో డబ్బులు పడేంత వరకు రైతన్న ఏదో రకంగా నష్టపోతూనే ఉన్నాడు. దానికి తోడు ప్రకృతి ప్రకోపం కూడా అన్నదాతను అగాథంలోకి నెట్టేస్తుంది. నాటు వేసిన మొదట్లో విపరీతమైన వర్షాలకు.. చేతికొచ్చే సమయంలో ఎండల ధాటికి నీరందక మొన్నటి వరకు.. నేడు చేతికి వచ్చిన తర్వాత అకస్మాత్తు వడగండ్ల వానలతో పంటలన్ని దెబ్బతిన్నాయి. తాజాగా గురువారం రాత్రి కురిసిన వడగండ్ల వానలకు చాలా గ్రామాల్లో పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. వరి చేన్లలో గింజలన్నీ నేలరాలి.. వట్టి గడ్డి మాత్రమే మిగిలింది అని రైతులు ఆవేదన చెందుతున్నారు. చేతికొచ్చిన బువ్వ నేలపాలు అయిందని వాపోతున్నారు.

గజ్వేల్ మండలంలోని బంగ్లా వెంకటాపూర్, కోమడిబండ, ధర్మ రెడ్డి పల్లి, గజ్వేల్ మున్సిపాల్టీలో సంగుపల్లి గ్రామంలో మొత్తం 126 ఎకరాలు వరి దెబ్బతిన్నది. 50 ఎకరాల మొక్కజొన్నకు నష్టం వాటిల్లింది. ఈ మేరకు శుక్రవారం వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అయితే పెట్టుబడి కోసం ఒక ఎకరాకు సుమారు రూ.25 వేల నుంచి రూ.35 వేలు.. మరికొన్ని చోట్ల రూ.45వేల వరకు ఖర్చు వచ్చిందని రైతులు చెబుతున్నారు. వడ్డీ రూపంలో పెట్టుబడి తీసుకొచ్చి పంటలు సాగు చేశామని.. చేతికొచ్చిన పంట వడగళ్ల వానలతో పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గజ్వేల్ పట్టణంలోని సంగుపల్లి గ్రామంలో రైతు కృష్ణమూర్తి, భాగమల్ల నరసింహులుతో పాటు పలువురి రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మొక్క జొన్న పూర్తిగా ధ్వంసం గాక వరి గొలుసులు రాలిపోయాయి. ట మాట ఇతర పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేపూర్, మర్కుక్, రాయ పోల్, కొండపాక మండలాల్లో మామిడి తోటలు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వమే పరిహారం అందజేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలను గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు శుక్రవారం పరిశీలించారు. గజ్వేల్ మండలంలో ధర్మారెడ్డిపల్లి, సంగుపల్లి, కోమటిబండ, జాలిగామ, గజ్వేల్ గజ్వేల్ మండలంలో ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 54 ఎకరాల్లో మొక్కజొన్న, 126 ఎకరాల్లో వరి పంట వడగళ్ల వర్షంతో దెబ్బతిన్నట్లు గుర్తించినట్టు వారు తెలిపారు. నష్టపోయిన పంటలు వివరాల గురించి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమం లోఎఈఓ నవీన్, రైతులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు వస్తుంది

- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ -నంగునూరు

ఉద్యోగ ధర్మాన్ని అంకితభావంతో నిర్వహించిన వారు విద్యార్థుల హృదయాల్లో నిలిచిపోతారని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. నంగునూరు ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు రొడ్డ సత్యనారాయణ రెడ్డి ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం శుక్రవారం జరిగింది. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామిగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొప్పదండి విద్యాసాగర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో సత్యనారాయణ రెడ్డి క్రమశిక్షణతో వ్యవహరించారన్నారు. ఉపాధ్యాయులు విద్యాబోధన చేయడంలో ఆదర్శంగా ఉండాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ.. సత్యనారాయణ రెడ్డి విధి నిర్వహణలో ఆదర్శంగా నిలిచారన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలను సమన్వయం చేసుకొని విద్యార్థుల ఉన్నతికి కృషి చేశారన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొప్పదండి విద్యాసాగర్ మాట్లా డుతూ.. డిగ్రీ చదివేటప్పుడు తన సహాధ్యాయి అయిన సత్యనారాయణ రెడ్డి క్రమశిక్షణతో చదువుకుని ఉపా ధ్యాయునిగా ఉద్యోగం చేస్తూ తమకు ఆదర్శంగా నిలిచా డన్నారు. మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ పొందుతున్న సత్యనారా యణ రెడ్డి విద్యార్థుల్లో క్రమ శిక్షణను పెంపొందించేందుకు కృషి చేశారన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ.. సత్యనారాయణరెడ్డి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారని చెప్పారు. ఈ సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగార్జున రెడ్డి, ప్రభాకర్ రావు, సుధాకర్, రమేశ్, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీశ్ కుమార్, బండారు ప్రసాదరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నేతలు పార్థసారథి, జయపాల్ యాదవ్, హరికృష్ణ, దేవులపల్లి నర్సింలు, బిక్షపతి, రాంగోపాల్ రెడ్డి, బాల కిషన్ తదితరులు పాల్గొని సత్యనారాయణ రెడ్డి దంపతులను సన్మానించారు.

విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-కొండపాక

విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని డీఆర్‌డీఓ విశ్రాంత శాస్త్రవేత్త బాలకిషన్ అన్నారు. కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచి పరిశీలన పరిశోధన కలవర్చు కోవాలన్నారు. ఆధునిక యుగంలో రోజురోజు ఆవిర్భవిస్తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలన్నారు. ఎంఈఓ బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ.. విద్యార్థి దశలో ఉన్నప్పుడే శాస్త్రవేత్తను అవుతానని నిర్ణయించుకొని ఆ వైపు కృషి చేసి లక్ష్యాన్ని సాధించాలన్నారు. కుకునూరుపల్లి పాఠశాల నుంచి శాస్త్ర వేత్తలు తయారు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుంచి అన్ని కోణాల వైపు ఆలోచన చేయాలని సూచించారు. విద్యార్థులనుకుంటే ఏదీ సాధించలేనిది లేదని శాస్త్రీయ అవగాహన పెంపొందించుకొని పరిశోధన వైపు ఆలోచనలను పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తను సత్కరించి మేమంటూ అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలో ప్రతిభను చాటి.. గ్రాండ్ బహుమతి ల్యాప్‌టాప్ అందుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ డా.బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మొదటి బహుమతి 01, రెండో బహుమతులు 02, మూడో బహుమతి 01, నాల్గో బహుమతులు 02, ఐదో బహుమతులు 03, స్పెషల్ బహుమతులు 08, కంసొలేషన్ బహుమతులు 79, బంగారు పతకాలు 307 మంది విద్యార్థులు గెలుచుకున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. విజేతలైన విద్యార్థులకు మెడల్స్ తో పాటు సర్టిఫికేట్స్ అందజేసి వారిని సత్కరించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రతిభ వెలికి తీయడానికే ఈ టాలెంట్ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీయం మధుసూదన్, కోఆర్డినేటర్ రాంబాబు, అకాడమిక్ డీన్ కరుణాకర్ రెడ్డి, సీబ్యాచ్ ఇంచార్జి సుధాకర్, ప్రైమరీ ఇంచార్జిలు బాబు, కవిత, ప్రి ప్రైమరీ ఇంచార్జి లక్ష్మి, ఒలింపియాడ్ ఇంచార్జి శేఖర్, ఏఓ రాజయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై బీజేపీ ప్రభుత్వం కుట్రలు

- సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-నంగునూరు

రాజ్యాంగంపై బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ ఆరోపించారు. ఏఐసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను మండలంలోని నర్మెట గ్రామంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం పట్ల రాజ్యాంగంను రచించిన అంబేద్కర్, జాతిపిత మహాత్మ గాంధీ పట్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును సరికాదన్నారు. అలాగే కాంగ్రెస్, అంబేద్కర్, మహాత్మా గాంధీ ఐడియాలజీ ఒక్కటేనని.. బీజేపీ కేంద్రం ప్రభుత్వం భారత రాజ్యాంగంను సవరించాలని చూస్తోందన్నారు. దీన్ని అందరూ ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పెట శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, డీసీసీ మహిళా అధ్యక్షులు లక్ష్మిబ్లాక్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య ముస్త్యాల యాదగిరి, గాండ్ల రమేశ్,తిప్పని రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

నిరుపేదలు కడుపునిండా తినాలనే సన్న బియ్యం



నవతెలంగాణ-తొగుట

నిరుపేదలు కూడా కడుపునిండా అన్నం తినాలనే ఉద్దేశంతోనే సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని మాజీ ఎంపీపీ గంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎల్.బంజార్‌పల్లి గ్రామంలో గల చౌకధరల దుకాణంలో శుక్రవారం సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పాలకులు రేషన్ కార్డుదారులకు ఇచ్చిన దొడ్డు బియ్యం పురుగు, తుంటేలతో నిండి ఉండేవన్నారు. వాటిని తినలేక ప్రజలు దళారులకు విక్రయించే వారన్నారు. దానిని గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డి.. నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతోనే సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. నేడు నిరుపేద కుటుంబంలో కడుపునిండా అన్నం తింటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ అధికారి అమూత్తుల్, పంచాయతీ కార్యదర్శి బాలమణి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి, కాన్గల్ సొసైటి డైరెక్టర్ కృష్ణ గౌడ్, సత్యం, భాస్కర. బిక్షపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు..

ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులకు అధిక దిగుబడి వచ్చి.. ఆర్థిక ప్రయోజనం ఉంటుందని గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మెన్ మద్దూరి మల్లారెడ్డి అన్నారు. గజ్వేల్ మండల పరిధిలోని అక్కారం శివారులో గల రైతు లక్ష్మణ్ సాగు చేసిన ఆయిల్ పంట మొదటి కోతను శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంట సాగు చేసి నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా మొదటి కోత ప్రారంభించినట్టు తెలిపారు. పామాయిల్ ధర మార్కెట్లో రూ.20 వేలకు పైగా రానున్నదని స్పష్టం చేశారు. ఈ పంట సాగుకు ప్రభుత్వం నుంచి కావాల్సిన మౌలిక సదుపాయాలను అందజేస్తున్నామన్నారు. మొక్కలకు, డ్రిప్ పరికరాలకు నాలుగేళ్ల పాటు పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, సబ్సిడీని అందిస్తున్నట్టు చెప్పారు. అలాగే ఆయిల్ పామ్ పంట సాగులో అంతర పంటలు కూడా సాగు చేసి లాభం పొందవచ్చన్నారు. ఇతర నూనెగింజల పంటలు సాగుతో పోల్చితే ఇది తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. దేశవ్యాప్తంగా నూనె అవసరాలను తీర్చడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఆయిల్ పామ్ పంట సాగుకు ఇక్కడి నేలలు అనుకూలంగా ఉంటాయన్నారు. పంటలు జీవవైద్యాన్ని కూడా పెంచుతాయని అన్నారు. కాబట్టి రైతులు ఆయిల్ పామ్ సాగుకు మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓలు జ్యోతి, మాధవి, ఫిల్డ్ అసిస్టెంట్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్వీనింగ్ ఆఫ్ స్కూల్ ప్రోగ్రాం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల 4,5,6,7వ తరగతి విద్యార్థులకు ట్వీనింగ్ ఆఫ్ స్కూల్ ప్రోగ్రాంలో భాగంగా పీఎ శ్రీ పాములపర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు తీసుకురావడం వచ్చారు. అందులో భాగంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నరోత్తం రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయ బృందం సాదరంగా ఆహ్వానించి.. విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, కిచెన్ గార్డెన్, వివిధ రకాల టిఎల్ఎ మొదలగు వాటిని ప్రదర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి వెంకట రాములు పాల్గొని.. ట్వినింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అనేక కొత్త విషయాలను నేర్చుకోగలుగుతారని వివరించారు. ఈ సందర్భంగా రెండు పాఠశాలల ఉపాధ్యాయులను విద్యార్థులను కార్యక్రమం విజయవంతం చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాములపర్తి ఉపాధ్యాయులు, అంగడి కిష్టాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ ఉపాధ్యాయులు సంతోషిమాత హారిక తదితరులున్నారు.

పేదరికాన్ని జయించిన డా.స్వేత స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-తొగుట

జ్ఞానంను మించింది ఏదీ లేదని.. చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పోతారాజు యాదగిరి-భాగ్య దంపతుల కుమార్తె డాక్టర్ స్వేత ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్న సందర్భంగా.. శుక్రవారం రోజున ఆమెకు స్వీట్ అందించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. యాదగిరి మొదటి నుంచి తన కుమార్తెను డాక్టర్‌గా చూడాలని కలలు కన్నాడని.. కుమార్తెకు బాసటగా నిలిచారన్నారు. గుండెపోటుకు గురై యాదగిరి మరణించినా.. చెక్కు చెదరని ఉక్కు సంకల్పంతో తల్లి భాగ్య సహకారంతో శ్వేత ఎంబీబీఎస్ పూర్తి చేసిందన్నారు. తండ్రి కన్న కలలను నెరవేర్చిందన్నారు. నాడు రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ నుంచి మొదలు కొని నేటి డా. స్వేత వరకు కూడా ఉన్నత చదువులతోనే అనుకున్నది సాధించడం గొప్ప విషయమన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ కుటుంబంలో ఒక స్వేత తయారు కావాలన్నారు. పేదరికంలో ఉన్నామని బాధపడే వారు స్వేతను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డబ్బి కారి పెంటోజీ, పిట్ల వెంకటయ్య, బండారు స్వామి గౌడ్, పోతరాజు రవీందర్, పాత్కుల బాలేష్, ఈదుగళ్ల పర్శరాములు, పులిగారి లక్ష్మణ్, సుతారి రాంబాబు, పోతారాజు స్వామి, అజాం, శేఖర్, రాజు తదితరులున్నారు.

జై భీమ్.. జై బాపు.. జై సంవిధాన్



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట్ మండలం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ పాదయాత్రలో భాగంగా మండలంలోని సేవాలాల్ మహారాజ్‌తాండా, నందారం, తురకవానికుంట, పోతా రం(జె), ధర్మారం, మసిరెడ్డితండా, బాల్‌నాయక్‌తాండా, కపూర్‌నాయక్‌తాండా మీదగా శుక్రవారం యాత్ర కొనసాగింది. ఈ పాదయాత్ర ముగింపు సభలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాంద్రాల దామోదర్ మాట్లాడుతూ.. దేశంలో అసమానతలు, వివక్షతలు తొలగి.. ఆర్థిక, సామాజిక జరగాలంటే రాజ్యాంగాన్ని రక్షించాలన్నారు. రాజకీయ లబ్ది కోసం రాజ్యాంగాన్ని బీజేపీ కాలరాసే పనిచేస్తున్నదని దుయ్య బట్టారు. అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ ఫలాలను సామాన్య ప్రజలకు దూరం చేసి, దేశ ప్రజల నోట్లో మన్ను కొట్టాలని ప్రయత్నాలు చేస్తోందని వివరించారు. అందులో భాగంగానే ఒకే దేశం ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు వంటివి తీసుకువచ్చి కుల మతాల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. కాబట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అవగాహన కల్పించి రాజ్యాంగ విలువలను తెలియజేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ముత్యాల సంజీవరెడ్డి, బద్దం రాజిరెడ్డి, బైరగోని శ్రీనివాస్, బుర్ర ప్రభాకర్, బండి కుమార్, హుస్నాబాద్ మార్కెట్ డైరెక్టర్ కరేంటోతు రవి, తిరుపతి నాయక్, నందారం గ్రామ శాఖ అధ్యక్షులు బాలరాజు, రాజు, మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు అనుముల నాగరాజు, అక్బర్, వెంకటయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నేతల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

సదాశివపేట మున్సిపల్‌లోని 19వ వార్డు ఇంచార్జి బారడి శివ, బీఆర్ఎస్ నేత ఆంజనేయులుల జన్మదిన వేడుకలను పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్, మాజీ వైస్ చైర్మెన్లు మాట్లాడుతూ.. యువత రాజకీయాల్లో రాణించాలని, నేటి యువత చేతిలోనే రేపటి దేశ భవిష్యత్తు ఉంటుందన్నారు. బరాడి శివ మాట్లాడుతూ.. నా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, పృధ్వీ, తులసి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని రేషన్ షాప్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం మేరకు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రామగౌడ్ శుక్రవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు వర్కల రమేష్ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కైసర్, సీనియర్ నాయకులు సార గోవర్ధన్, ఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షులు మనోజ్, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

న్యాల్ కల్ మండలంలోని న్యామత బాద్, శంశోల్లాపూర్, ఖలీల్ పూర్, రత్నాపూర్, కాకి జన్వాడ , పలు గ్రామాల్లో శుక్రవారం రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకంను కాంగ్రెస్ నాయకులు కాకిజన్వాడ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకంను తీసుకురావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ జగనాథ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సామేల్, శాంత్ కుమార్ పాటిల్, న్యామత బాద్ అప్పారావు పాటిల్, సతీష్, నాగేష్, అశ్విన్, రేషన్ డీలర్లు లబ్ధిదారులున్నారు.

వీరభద్ర విద్యాలయం విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మునిపల్లి

గురుకుల ఫలితాల్లో సత్తా చాటిన వీరభద్ర విద్యాలయం విద్యార్థులు. కంకోల్‌లోని వీరభద్ర విద్యాలయ తొమ్మిది మంది విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష రాయగా తొమ్మిది మంది తమ ప్రతిభను చాటిన తొమ్మిది మంది విద్యార్థులు సీట్ సాదించారు. అందుకు వారికి పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందుకుగాను ఆనందం వ్యక్తం చేశారు.

ఘనంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల వార్షికోత్సవం

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని తొగర్‌పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల వార్షికోత్సవంను ఎంఈఓ దశరథ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి ఎంఈఓ విద్యాసాగర్ హాజరై మాట్లాడుతూ.. గవర్నమెంట్ పాఠశాలలో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్, ఎంపీడీవో శ్రీనివాస్, ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు, తాజా మాజీ సర్పంచ్ మౌనిక శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అకాల వర్షం.. పంటలకు నష్టం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

వరుసగా కురుస్తున్న అకాల వర్షాలకు జొన్న, ఉల్లిగడ్డ కూరగాయలు తదితర పంటలకు నష్టం కల్గిందని రైతులు వాపోతున్నారు. ప్రధానంగా వర్షాంతో ఈదురు గాలులు జొన్న నేలవాలి నష్టం కల్గిందన్నారు రైతులు. టేకుర్, మెటల్ కుంట, మండలంలో ఆయా గ్రామాల్లో వ్యవసాయ పొలాల్లో పంటలకు వర్షం నష్టం కలిగిందని రైతులు, చేతికొచ్చిన పంటలు వర్షాలతో దెబ్బతింటున్నాయి. వ్యవసాయ అధికారులు పంటలకు పరిశీలించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గీతంలో అత్యాధునిక ఫుడ్ సైన్స్, టెక్నాలజీ ల్యాబ్‌లు ప్రారంభం

నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యా నైపుణ్యం, పరిశ్రమ-ఆధారిత అభ్యాసం వైపు గణనీయమైన పురోగతిలో భాగంగా, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం రెండు అత్యాధునిక ప్రయోగశాలలను (ఫుడ్ అనాలిసిస్ ల్యాబ్, ఫుడ్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్ అండ్ సెన్సరీ ఎవాల్యుయేషన్ ల్యాబ్) పరిశ్రమ నిపుణులు ప్రియా ఫుడ్స్ పరిశోధన-అభివృద్ధి విభాగం (ఎన్ పీడీ) డిప్యూటీ జనరల్ మేనేజర్ నిరుపమ ఎస్.దేశికన్, దొడ్లా డైరీలో నాణ్యతా విభాగాధిపతి మోహన్ కుమార్ రేటూరి శుక్రవారం ప్రారంభించారు. ఈ అత్యాధునిక సౌకర్యాలు యూజీ, పీజీ విద్యార్థులను ఆహార పరిశ్రమలో విజయానికి కీలకమైన ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. తద్వారా వారు సమగ్ర ఉత్పత్తి పరీక్ష, ఆచరణాత్మక ప్రయోగాలు, వినూత్న పరిశోధనలను నిర్వహించగలుగుతారు. అతిథులు విద్యార్థులను ఉత్సాహపరిచేలా మాట్లాడారు. ఆహార నాణ్యత, భద్రత, ఉత్పత్తి అభివృద్ధితో సహ కీలకమైన పరిశ్రమ అంశాలపై లోతైన అవగాహనను కల్పించారు. ఫుడ్ సైన్స్ కోర్సు సమన్వయకర్త డాక్టర్ జి.నిహారిక ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరిశోధనను ప్రోత్సహించడానికి, కొత్త ఆహార ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి, వ్యవస్థాపక అవకాశాలను అన్వేషించడానికి, విద్యా, వృత్తిపరమైన వృద్ధిని మరింత మెరుగుపరచడానికి ఈ అత్యాధునిక ల్యాబ్ లను పూర్తిగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. తొలుత, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, అతిథులను స్వాగతించి, ఆహార రంగానికి వారి అమూల్యమైన సహకారాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదులో ఏప్రిల్ 3-4 తేదీల్లో పర్యావరణ హిత కృత్రిమ మేధస్సు, పరిశ్రమల్లో వినియోగం (గ్రీన్ ఏఐ-2025) పేరిట నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ



సదస్సు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సు ఏఐ రంగంలో జ్ఞాన మార్పిడి, ఆవిష్కరణ, సహకారం కోసం ఒక వేదికగా తోడ్పడింది. ఏఐ, దాని వినియోగిస్తున్న నిపుణులు కొంతమందిని ఒకచోట చేర్చినట్టు తెలిపారు. వారందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలను డాక్టర్ నందిత తెలియజేశారు. చివరగా, ఈ సదస్సులో స్వయంగా పత్ర సమర్పణ చేసిన వారికి ప్రశంసా పత్రాలను సీఎస్ఈ (ఏఐ అండ్ ఎంఎల్) విభాగాధిపతి ప్రొఫెసర్ శిరీష, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ప్రదానం చేశారు.

5 శాతం రిబేట్ (ఎర్లీ బర్డ్ స్కీమ్) పై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ మాసంలో ఆస్తి పన్నులు చెల్లించిన టాక్స్ ప్లేయర్స్‌కి 5శాతం రిబేట్ మంజూరు చేస్తూ విడుదల చేసిన ఎర్లీ బర్డ్ స్కీమ్ జీవో నెంబర్ 27511/2025-26 మేరకు శుక్రవారం బొల్లారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ మధుసూదన్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు కంప్యూటర్ ఆపరేటర్లు మొదలగు మున్సిపల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏప్రిల్ నెలాఖరు వరకు టాక్స్ పేయర్స్‌ని మొబిలైజ్ చేసే విధానం, సమాచారం అందజేసే విధానం, ట్యాక్స్ కలెక్షన్ చేసే విధానంపై అధికారులు జారీ చేసిన ఆదేశాలు, విధించిన టార్గెట్లు, లక్ష్య చేదన మొదలగు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తగు సూచనలు, సలహాలు టాక్స్ కలెక్షన్ టీం సభ్యులందరికీ వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బొల్లారం రెవెన్యూ కలెక్షన్ టీం సమర్థవంతంగా విధులు నిర్వహించి రూ 15.98 కోట్లకు రూ.14.08 కోట్ల ఆస్తి పన్నులు 88శాతం వసూలు చేసి



రాష్ట్రస్థాయిలో 12 వ స్థానం, సంగారెడ్డి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో బొల్లారం మున్సిపాలిటీ నిలిచిన సందర్భంగా గురువారం జరిగిన రాష్ట్రస్థాయి మున్సిపల్ సమీక్ష సమావేశంలో సీడీఎంఏ శ్రీదేవి అభినందనలు తెలుపుతూ బొల్లారం మున్సిపాలిటీకి (కమిషనర్ మధుసూదన్ రెడ్డి) ప్రశంసా పత్రాన్ని అందజేసిన శుభ సందర్భంలో రెవెన్యూ కలెక్షన్ టీం సభ్యులందరినీ అభినందనలు తెలుపుతూ సన్మానించారు. 5శాతం రిబేట్ (ఎర్లీ బర్డ్ స్కీమ్) ఈ నెలాఖరు వరకు అమల్లో ఉంటుంది. కాబట్టి ట్యాక్స్ పేయర్స్ అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆస్తి పన్నులు ఈ నెలలోనే చెల్లించి 5శాతం రిబేటు పొంది తమ డబ్బులను ఆదా చేసుకోవాల్సిందిగా కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

'రాజీవ్ యువ వికాసం' కోసం సహాయ కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ- జోగిపేట

అందోల్ జోగిపేట పురపాలక సంఘంలో రాజీవ్ యువ వికాసం పథకం సహాయ కేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పురపాలక సంఘం పరిధిలోని 18 ఏండ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతీ యువకులకు స్వయం ఉపాధి కొరకు రాయితీపై ప్రభుత్వం అందించే రుణాలకు దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 14 వరకు చివరి తేదీ అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో దరఖాస్తూలు అందుబాటులో ఉంచడం జరిగిందనీ, సందేహాల నివృత్తి కొరకు పురపాలక సంఘ కార్యాలయములో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ అసిస్టెంట్ బి.శ్రీధర్ ఆర్.ఐ.నారాయణ, సిబ్బంది లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రాజిరెడ్డి దంపతులకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-జహీరాబాద్

మహేంద్ర మహేంద్ర పరిశ్రమలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ ఇటీవలే పదవీ విరమణ పొందిన రాజీరెడ్డి దంపతులకు బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక గాంధీనగర్ కలోనిలోని బెడబుడగజంగం కమిటీ ఆవరణలో కార్మిక నాయకుడు పింగళి రాజిరెడ్డికి దాదాపు 20 ఏండ్ల పాటు సీఐటీయూ మహీంద్రా అండ్ మహేంద్ర ప్రధాన కార్యదర్శిగా చేసి ఇప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉంటూ ఆయన పదవి విరమణ పొందిన సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగజంగం నాయకులు మాదినం అంజయ్య మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కొరకు అనునిత్యం పోరాడి కాంట్రాక్టు కార్మికులకు, క్యాంటీన్ ఈఎస్ఐ, పీఎఫ్ పండగల సెలవులు మొదలుకొని పర్మనెంట్ కార్మికులవరకు కూడా మంచి వేతనాలు పెంచి కార్మికుల పిల్లలకు పదో తరగతి బేస్ పైన ఉద్యోగాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.



మగవారితో పాటు ఆడపిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన దాంట్లో రజిరెడ్డి పాత్ర చాల ముఖ్యమని తెల్పుటకు సంతోషంగా ఉంది. ఎన్నికలప్పుడు మాత్రమే తమ యూనియన్ వేరే యూనియన్‌గా చూసేవారు తప్ప ఎన్నికల తర్వాత కార్మికులందరూ ఒక్కటేనని భావించేవారు. ఎవ్వరికీ నష్టం కలుగకుండా యూనియన్‌నీ నడిపేవారు. అందుకే ఆయనను ఆదర్శంగా తీసుకోవాలనీ తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు విభూతి రాములు, జిల్లా సలహాదారులు చిత్తారి శ్రీనివాస్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం నగేష్, ఎడివెల్లి శివ్వయ్య, కొమారి నాగేశ్ ,మాజీ సర్పంచ్ జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివంపేట పాఠశాలలో వార్షికోత్సవం

నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని శివంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వేదశ్రీ మాట్లాడుతూ.. పీఎం ఎస్ఆర్ఐ పథకానికి ఎంపికైన ఈ పాఠశాలలో ఈ సంవత్సరం అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులను స్టడీ ట్రిప్‌పై హైదరాబాద్ లోని విజ్ఞాన కేంద్రాలను సందర్శించడం, ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా సింగూర్ జెన్కో కేంద్రాన్ని, సింగూర్ ప్రాజెక్టులాంటి ఈ కార్యక్రమాలు పీఎం, ఎస్ఆర్ఐ పథకం క్రింద చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ మన్నె కిరణ్ కుమార్, ఎంపీడీవో శంకర్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడటం మన బాధ్యత

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని పిచ్చరగడి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాక సమావేశం ఆయన గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించిన టీపీసీసీ ఏక్సిక్యూటివ్ మెంబెర్ ధనాలక్ష్మీతో కలిసి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాక సమావేశం నిర్వహించి, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించి, పాదయాత్ర శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రతి పౌరుని హక్కు అలాంటి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం విలువలు రాజ్యాంగ స్ఫూర్తిని గ్రామ ప్రజలకు వివరించారు. యాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ మాజీ మంత్రి గారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అర్షద్ గ్రామ పార్టీ అధ్యక్షులు వీర రెడ్డి ,కోహిర్ టౌన్ అధ్యక్షులు.శంషేర్, మాజీ ఎంపిపి షౌకత్ గారు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముజమ్మిల్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మెదక్‌డెస్క్: కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు రాజ్యాంగంపై పార్లమెంటు సమావేశాలో అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ మండల నాయకులు తీవ్రంగా ఖండిస్తూ ర్యాలీ చేపట్టారు. న్యాల్‌కల్ మండల కేంద్రంలో ముఖ్య కూడలి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగం రక్షించుకుందాం.. అంటూ జై బాపు.. జై భీమ్.. జై సవిధాన్ అనే నినాధానలతో ర్యాలీ చేపట్టారు. తర్వాత నాయకులు, యువకులు అందరూ ప్రతిజ్ఞ చేశారు. . న్యాల్‌కల్ లో ముఖ్య కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ సిద్ధి లింగయ్య స్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ మెటల్ కుంట తిరుప తిరెడ్డి, సొసైటీ చైర్మెన్ సిద్ధి లింగయ్య స్వామి, మాజీ సర్పంచ్ అడివప్ప, శాంత్ కుమార్ పాటిల్, ముంగి శ్రీనివాసరెడ్డి, నల్లవల్లి శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులపై కఠిన చర్యలు తీసుకోవాలి

-కలెక్టర్ వల్లూరి క్రాంతికి వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవా లనీ, నింధితులను అరెస్ట్ చేయాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి బాధితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకొని బాధితులు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీవీఎంసీ మెంబర్,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబళ్ల దుర్గాప్రసాద్,తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, కేవిపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్, గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, సీనియర్ నాయకులు అనంతయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ పోతురాజు పవన్, ఎంబీసీ సంఘాల జిల్లా అధ్యక్షులు హనుమంత్ రామ్ జోషి, బాధితులు పల్లె సంజీవయ్య, మోహన్ రాజ్, జిల్లా నాయకులు సత్యానందం రవీందర్ జిల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావును కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు



నవతెలంగాణ-సిద్దిపేట

ఇటీవల సిద్దిపేట జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన జనార్దన్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన ఇద్దరిపై కేసు

నవతెలంగాణ-కొండపాక

ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో దుద్దెడ గ్రామానికి చెందిన యం.ఎ. జావిద్, ఎస్.కె. షామీమ్‌లు మంగళవారం రోజు సిద్దిపేటలో బస్సు ఎక్కి దుద్దెడ వెళ్లేందుకు టికెట్ తీసుకున్నారు. దుద్దెడకు చేరుకోగానే మసీద్ వద్ద బస్సు ఆపమని అడిగారు. అందుకు డ్రైవర్.. ఇది హైవేరోడ్డు ఇక్కడ ఆపడం కుదరదని చెప్పి ముందుకు వెళ్ళి దుద్దెడ స్టేజ్ వద్ద బస్సు ఆపాడు. దాంతో తాము అడిగిన చోట బస్సు ఎందుకు ఆపలేదని వారిద్దరు కలిసి డ్రైవర్ నరేందర్ రెడ్డిని దుర్భాషలాడుతూ దాడి చేశారు. అడ్డు వచ్చిన కండక్టర్ శ్రీనాథ్‌పై కూడా దుర్భాషలాడుతూ దాడికి దిగారు. బస్సులో ఉన్న ప్రయాణికులు అడ్డుకోవడంతో వారు ఇద్దరు వెళ్లిపోయారు. శుక్రవారం ఆర్టీసీ డ్రైవర్ నరేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు పై ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్ పెక్టర్ విద్యాసాగర్ తెలిపాడు.

కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న వృద్ధుడు మృతి

నవతెలంగాణ-కొండపాక

బీడీ తాగుతుండగా ప్రమాదవశాత్తు బ్లాంకెట్ అంటుకొని గాయపడిన వృద్ధుడు.. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రుక్కి సాయిలు(72)కు కొద్ది నెలల క్రితం పక్షవాతం వచ్చింది. ఎడమ కాలు లేవకపోతుండడంతో చికిత్స పొందుతూ ఇంట్లోనే ఉంటున్నాడు. మార్చి 16న ఇంట్లో ఎవరూ లేని సమయంలో సాయిలు బీడీ తాగుతుండగా.. ప్రమాదవశాత్తు బ్లాంకెట్ అంటుకుని గాయపడ్డాడు. దాంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాటి నుంచి చికిత్స పొందుతున్న అతడు గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు పోలీసులు చెప్పారు.

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మర్కుక్

రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవ కేంద్రంలో కౌంటర్ అందజేయాలని మర్కుక్ ఎంపీడీవో కె. ఆశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 14 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీవో శాంతి తదితరులున్నారు

ఆదర్శ విద్యాలయ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయ వార్షికోత్సవ వేడుకలను సిబ్బంది శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడారు. కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాల్లో సౌకర్యాలున్నాయని.. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ మాలోత్ సంగీత,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమన్వయంతో బ్రహ్మోత్సవాల నిర్వహణ

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వ అధికారుల సమన్వయంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించినట్టు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జెల్లా ప్రభాకర్ తెలిపారు. ఈనెల4 నుంచి 20 వరకు నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి సారథ్యంలో మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో.. భక్తులకు కల్పించనున్న సౌకర్యాలు, శాంతిభద్రతల పరిరక్షణ, విద్యుత్ సరఫరా, తాగు నీరు, పారిశుద్య నిర్వహణ, బస్ సౌకర్యం వంటి అంశాలపై ప్రభుత్వాధికారులతో ఆలయ అభివృద్ధి కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేల ప్రభుత్వాధికారులు తమవంతు కృషి చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. వైద్యాధికారి మాధురి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది హజరయ్యారు.

మహమ్మద్‌షాపూర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని మహమ్మద్‌షాపూర్ గ్రామంలో శుక్రవారం సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పడాల రాములు, గ్రామ ఇంచార్జ్ అన్నారెడ్డి గారి సంపత్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రాజా గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి లాలు తదితరులు పాల్గొన్నారు

అక్రమ నిర్మాణాల తొలగింపు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

నిబంధనలను అతిక్రమించి రోడ్డును ఆక్రమించుకుని నిర్మించిన ప్రహరీ గోడను మున్సిపల్ కమిషనర్‌టి మల్లికార్జున్‌గౌడ్ జెసిబితో శుక్రవారం తొలగించారు .ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మున్సిపల్ నిబంధనలను అతిక్రమించి రోడ్లపై అక్రమ నిర్మాణాలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. ప్రతి కాలనీలో 30ఫీట్ల రహదారి ఉండాలని, విద్యుత్తు లైన్, మిషన్ భగీరథ వాటర్ లైన్, మురికి కాలం నిర్మాణం కోసం తగినంత విస్తరణ ఉండేలా నిర్మాణాలు జరుపుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనం (ఫైర్ఇంజన్) వంటి వాహనాలు కాలనీలోకి వెళ్లేందుకు దారి లేక పెద్దఎత్తున ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశాలు అక్రమ నిర్మాణదారులు గ్రహించాలని తెలిపారు. పంతాలకు, పట్టింపులకు పోయి కాలనీవాసులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని సూచించారు.

పోలీస్‌స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం



నవతెలంగాణ-దౌల్తాబాద్

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా తొగుట సీఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్‌దీప్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. జాతి, మతం, కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. తప్పు చేసిన వారిని చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు. యువత సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును తృంచివేయాలన్నారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో వివిధ మతాలకు చెందిన పెద్దలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి లక్ష్యం వైపు నిలవాలి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యం వైపు నిలవాలని, క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని హుస్నాబాద్ ఎంఈఓ మనీల అన్నారు. సర్ సి.వి.రామన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్నాతకోత్సవ (గ్రాడ్యుయేషన్ డే) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తులో ఉన్నత చదువులు చదవడానికి పునాది లాగా ఉంటుందన్నారు. గ్రాడ్యుయేషన్ డే ఎల్లప్పుడూ విద్యార్థుల మనసులో నిలిచి అనుకున్న లక్ష్యాలు సాధిస్తారన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆటుతర్వాత విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి



నవతెలంగాణ-మిరుదొడ్డి

మహిళా సంఘం ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి చెందుతారని ఏపీఎం డాకయ్య, సీసీ సిద్ధిరాములు, వైకుంఠం, దేవదాస్, శ్రీనివాస్, బాలరాజు లు అన్నారు. మిరుదొడ్డి అక్బర్ పేట భూంపల్లి మండలంలోని లింగుపల్లి, మల్లుంపల్లి, కాజీపూర్, మోతేతో పాటు పలు గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు సంఘాలుగా ఏర్పడి డబ్బును పొదుపు చేసుకుంటే కుటుంబాలకు ఆర్థికంగా ఎంతగానో దోదపడుతుందన్నారు. కొత్త బైలా ప్రకారం గ్రామ సంఘాల్లో ఈసీ మెంబర్లు ఏర్పాటు చేసుకొని అధ్యక్ష కార్యదర్శులను నియమించుకోవాలని సూచించారు. చిన్న సంఘాల ద్వారా మహిళలు పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. బ్యాంకు రుణాలు, శ్రీనిధి సాయం కూడా అందుతాయన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు మహేష్, భూపాల్, నసీరుద్దీన్ వెంకటలక్ష్మి వివిధ గ్రామాల వివోఏలు, వివో అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అపన్న హస్తం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి జిల్లా పరిషత్‌పాఠశాలకు చెందిన పెద్దబోయిన వంశీ, అతడి సోదరి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్‌వీఎం ఆసుప త్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స నిమిత్తం భారీ మొ త్తంలో డబ్బులు అవసరం కావడంతో.. పాఠశాలకు చెంది న గరిపల్లి లావణ్య, తెలుగు పండిట్ బంధువులు అమెరి కాలో నివాసం ఉంటున్న వారి మిత్రులు మునిష్ గై కాలిఫో ర్నియావారు రూ.లక్ష, గరిపల్లి సౌజన్య ప్రవీణ్ రూ.40,000, వారి మిత్రబృందం రూ.55,000 ఇతర శ్రేయోభిలాషులు 5,000. అందరూ కలిసి రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు నరోత్తం రెడ్డి, లావణ్యలు బాధిత కుటుం బానికి ఈ నగదుకు సంబంధించిన చెక్కును అందజేశారు. కాగా దాతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఆపద సమయంలో ఆదుకున్న వారందరికీ బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ఎక్స్ ఫ్లోరా ది నాలెడ్జ్ ఒలంపియాడ్‌లో అశ్రా నర్మిన్‌కు మొదటి ర్యాంక్

నవతెలంగాణ-సిద్దిపేట

రవీంద్ర భారతిలో నిర్వహించిన ఎక్స్ ఫ్లోరా ది నాలెడ్జ్ ఒలంపియాడ్ 2024-2025లో జనరల్ నాలెడ్జ్ ఎగ్జామినేషన్ లో మాస్టర్ మైండ్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న అశ్రా నర్మిన్ స్టేట్‌లో మొదటి స్థానం సాధించినట్టు మాస్టర్ మైండ్ స్కూల్ ఛైర్మన్ రాజు సంఘాని తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన అవార్డు కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ హాజరైన ఎక్స్ జాయింట్ డైరెక్టర్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వీవీ లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు తెలిపారు. ఎక్స్ ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస రావు, గీతం స్కూల్ ప్రొఫెసర్ టి విశ్వం, జోసెఫ్ రత్న జయకర్ లు అతిథులుగా పాల్గొన్నట్లు తెలిపారు.



సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలం కేంద్రంలో రూ.20 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు బీజేపీ మండల అధ్యక్షురాలు దేవుడి లావణ్య నరసింహారెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ రఘునందన్ రావు నిధులు, ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి సీసీరోడ్డు నిర్మాణం కోసం రూ.20 లక్షలు మంజూరు చేశారన్నారు. గ్రామంలో గల మోడల్ స్కూల్ నుంచి చేగుంట రోడ్డు వరకు ఈ పనులు జరుగుతాయన్నారు. ఎంపీకి గ్రామ ప్రజలు, మోడల్ స్కూల్ యాజ మాన్యం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినియర్ జిల్లా నాయకులు కుమ్మరి నర్సింలు మండల్ ఉపాధ్యక్షులు గడ్డమిది స్వామి శక్తి కేంద్రం ఇన్చార్జులు భాను, చిక్కుడు స్వామి, స్వామి బూత్ అధ్యక్షులు దుర్గాదాస్, స్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



బీజేఆర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

నవతెలంగాణ-సిద్దిపేట

బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బీజేఆర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోవాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించినట్టు హడక్ కమిటీ సభ్యులు పొడిశెట్టి శ్రీనివాస్, జువ్వన్న ప్రసాదులు తెలిపారు. విజేతలకు నేడు(శనివారం) బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరేష్, బయ్యారం యాదగిరి, నిర్వాహకులు ప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవలు

నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కుల మతాలకతీతంగా సేవలు అందిస్తున్నారని ఐపిసి గంప కృష్ణమూర్తి అన్నారు. వాసవి క్లబ్ జోన్ చైర్మన్ చకిలం రవి వినోదల పెళ్లి రోజు సందర్భంగా స్థానిక వైశ్య భవన్ గోశాలలోని గోవులకు శుక్రవారం ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ అరవపల్లి హరి కిరణ్, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మురంశెట్టి కుమార్, శచిగుల్లపల్లి సత్యనారాయణ, క్లబ్ నాయకులు పెద్ది శ్రీనివాస్, గౌరి శెట్టి దామోదర్, ఉప్పల కృష్ణ, చొక్కారపు శ్రీధర్, జూలూరు శ్రీనివాస్, కొండూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘనతో జరిమానా

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని గండిపల్లికి చెందిన బాణోతు బాలి, బాణోతు ఈర్య గతంలో గుడుంబా కేసులో తహసీల్దారు ఎదుట బైండోవర్ అయ్యారు. ఇటీవల మరోసారి గుడుంబా తయారీ చేస్తూ పట్టుబ డడంతో బైండోవర్ నిభంధనలు ఉల్లంఘించినందుకు తహసీల్దార్ అనంత రెడ్డి ఆదేశానుసారం రూ.50వేల జరిమానా విధించినట్టు ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు.

వైభవంగా శోభాయాత్ర

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గ్రామాలయంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవమూర్తుల విగ్రహాలను గ్రామ మహిళల కోలాటాలతో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక రథంపై పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి ఎకశిల గుట్టపైకి చేర్చారు. ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.